AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily

సంపుటి : 15 సంచిక : 83 | బుధవారం 1, జనవరి 2025 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | ఉత్తరాంధ్ర | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



కొత్త తలంపులు..
కొత్త ఆలోచనలు..
కొత్త నిర్ణయాలు..
కొత్త ప్రణాళికలు..
కొత్త ఆశలు...
ఆకాంక్షల...ఆశయ
సాధన లక్ష్యంగా
కొంగొత్త ఏడాది
ప్రగతి దిశగా
అడుగులు వేస్తారని
ఆకాంక్షిస్తూ...
కొంగొత్త వసంతానికి
స్వాగతం పలుకుతూ...



మీ
దాస్ యం
చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్
అక్షిత తెలుగు జాతీయ దిన పత్రిక

# 4న తెలంగాణ కేబినేట్ భేటీ

- రైతు భరోసా, పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులపై చర్చ
- యాదగిరిగుట్ట బోర్డు నియామకంపైనా చర్చకు అవకాశం
- సిఎం రేవంత్ అధ్యక్షతన సచివాలయంలో భేటీ

తెలంగాణరాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జనవరి 4న సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో జరగనుంది. రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులు, టూ రిజం పాలసీపై చర్చించే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల స్వీకరణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్దిదారులకు సబ్సిడీ రేట్లతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేయాలన్న ప్రతిపాదనపై కేబినెట్ చర్చించనున్నట్లు సమాచారం.

వివరాలు 2లో..





## నా తెలంగాణలో బువ్వకోసం ఏడ్పులా

పట్టెడన్నం కోసం పసిబిడ్డల ఆర్తనాదాలు : కేటీఆర్

వార్త 2లో

## ఫార్ములా-ఈ రేసు కేసులో ముగిసిన విచారణ

- తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దు
- మధ్యంతర ఉత్తర్వులను పొడిగించిన హైకోర్టు

ఫార్ములా-ఈ రేసు వ్యవహారంపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ ముగిసింది. తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశిస్తూ.. మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది.



వార్త 2లో

## పట్నం నరేందర్‌రెడ్డికి నోటీసులు



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి బొంరాస్‌పేట పోలీసులు నోటీసులు ఇచ్చారు. కాంగ్రెస్ నేత శేఖర్‌పై రోటిబండ తండావాసులు దాడి చేసిన ఘటనలో జనవరి 2న విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఇప్పటికే రోటిబండ తండా ఘటనలో పట్నం నరేందర్ రెడ్డికి హైకోర్టు షరతులతో కూడి బెయిల్ ఇచ్చింది. అయితే బెయిల్‌పై ఉండి కూడా షరతులను ఉల్లంఘిస్తూ ప్రెస్ మీట్ పెట్టారని బొంరాస్‌పేట పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఎల్లుండి విచారణకు రావాలని మాజీ ఎమ్మెల్యేకు నోటీసులు పంపించారు.



## భగీరథమ్మ చెరువులో ఆక్రమణల కూల్చివేత

ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి దిగిన హైడ్రా

వార్త 2లో

## సమిష్టి కృషితో వికసిత భారత్

కొత్త సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా మోడీ

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :



నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలను ఉద్దేశిస్తూ.. పోస్టు పెట్టారు. ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలను గురించి వివరిస్తూ ఓ వీడియోను షేర్ చేశారు. 'సమష్టిగా ప్రయత్నించి.. 2024లో అనేక విజయాలు అందుకున్నాం. 2025లో మరింత కష్టపడి పని చేసి వికసిత్ భారత్ కలను సాకారం చేసుకుందాం' అని మోదీ పేర్కొన్నారు. దీనితో పాటు ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలకు సంబంధించిన వీడియోను ఆయన పంచుకున్నారు. ఈ వీడియో ఒక ఏడాది కాలంలో సాధించిన పురోగతి, ఐక్యత, వికసిత్ భారత్ వైపు వేసిన అడుగులను గుర్తుచేస్తుందన్నారు.



వార్త 2లో

## కేటీఆర్‌ను ఓ రెండు రోజులు ఎంజాయ్ చేయనీయండి

## రైతు భరోసాపై ఇంకా నిర్ణయించలేదు

విధివిధానాలపై చర్చిస్తున్నాం: మంత్రి తుమ్మల



వార్త 2లో

## కనీసం జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదు

డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కష్టాలు తెచ్చింది : హరీశ్‌రావు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తాం అంటూ డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులకు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం శోచనీయం. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న 6 వేల మంది ఆర్పీలకు ఆరు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నా వారిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. జీతాల కోసం ఉద్యోగులు రోడ్డెక్కి నిరసనలు తెలుపుతున్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టయినా లేకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.



## కేసీఆర్ హయాంలో ఒక్క ప్రాజెక్ట్ పూర్తి కాలే

మండిపడ్డ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

:కేసీఆర్ హయాంలో ఒక్క ప్రాజెక్టు పూర్తిగా నిర్మాణం చేయలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. గత ప్రభుత్వంలో రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి... నామ మాత్రం ఆయకట్టు మాత్రమే చేశారని చెప్పారు. ప్రాజెక్టులపై ఆయన జలసౌధలో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..పాలమూరు రూ.27వేలు, సీతారామ ప్రాజెక్టు రూ.8వేలు ఖర్చు చేసి ఒక్క ఎకరా ఆయకట్టు కూడా ఇవ్వలేదన్నారు. 800 టీఎంసీల తెలంగాణకు 299 టీఎంసీ, ఆంధ్రాకు 519 టీఎంసీ గతంలో ఒప్పుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 500 టీఎంసీ నీళ్ల కోసం సర్కార్ ÷ట్ చేస్తోందని చెప్పారు. సమక్క సారలమ్మ 44 టీఎంసీలు త్వరలోనే క్లియర్ కాబోతున్నాయన్నారు.. రాబోయే ఐదేళ్లలో రికార్డు స్థాయిలో కొత్త ఆయకట్టు తేవాలని ముందుకు వెళ్తున్నామని చెప్పారు. 18వందల లష్కర్‌లను ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియమించబోతున్నామని తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు వచ్చేలా ప్రణాళికలు చేస్తున్నామన్నారు.ఇరిగేషన్ శాఖలో పదోన్నతులు వచ్చే పది నెలల్లో పూర్తి చేస్తామన్నారు. అధికారులు బాధ్యతగా ఉండకపోతే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు మిర్యాల గూడ ఏఈనీ సస్పెండ్ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.






వార్త 2లో

## భారీగా పెరిగిన మద్యం అమ్మకాలు

# ఫార్ములా-ఈ రేసు కేసులో ముగిసిన విచారణ

## తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

## మధ్యంతర ఉత్తర్వులను పొడిగించిన హైకోర్టు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఫార్ములా–ఈ రేసు వ్యవహారంపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ ముగిసింది. తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశిస్తూ.. మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై గత విచారణ సందర్భంగా .. ఈనెల 30 వరకు అరెస్టు చేయొద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కేటీఆర్‌పై ఏసీబీ నమోదు చేసిన కేసులో దర్యాప్తు కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. పది రోజుల్లో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను ధర్మాసనం ఈనెల 27కి వాయిదా వేసింది. ఆ తర్వాత విచారణ 31కి వాయిదా పడింది. తాజాగా ఇరు వైపులా వాదనలు ముగియగా.. కేటీఆర్ పిటిషన్‌పై తీర్పును రిజర్వు చేసింది. తీర్పు ఇచ్చే వరకు అరెస్టు చేయొద్దని మధ్యంతర ఉత్తర్వులు పొడిగించింది. ఏసీబీ తరఫున అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా – ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ – కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. అన్ని ఆధారాలు బయటపడతాయని ఏజీ తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుదారు దానకిశోర్ వాంగ్మూలం సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. నిందితులు అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా అని న్యాయస్థానం అడిగింది. ఇప్పటివరకు నిందితులు ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయలేదని, ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ధర్మాసనానికి ఏజీ తెలిపారు. దానకిశోర్ తరఫున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పురపాలక శాఖ మంత్రి పర్యవేక్షణలోనే ఆ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. రేసింగ్‌కు సంబంధించిన చెల్లింపుల దస్త్రాన్ని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆమోదించారని కోర్టుకు తెలిపారు. రేసింగ్ వ్యవహారంలో అన్ని రకాల నిబంధనలను ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

# నా తెలంగాణలో బువ్వకోసం ఏడ్పులా

## పట్టెడన్నం కోసం పసిబిడ్డల ఆర్తనాదాలు : కేటీఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ సర్కార్ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. అన్నపూర్ణ వంటి నా తెలంగాణలో బువ్వకోసం బిడ్డల ఏడ్పులా అని ఆవేదన వ్యక్తం చేశారు. 1.50 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిన నా తెలంగాణలో పట్టెడన్నం కోసం పసిబిడ్డలు ఆర్తనాదాలు చేస్తున్నారని అన్నారు. దశాబ్దాల కాంగ్రెస్ పాలన మూలంగా ఆకలిచావులు, ఆత్మహత్యలు, వలసలు, అంబలి కేంద్రాలకు నిలయమైన తెలంగాణను పదేళ్ల కేసీఆర్ పాలనలో దేశానికే అన్నపూర్ణగా నిలిపామని గుర్తు చేవారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో అన్నమో రామచంద్రా అని ఆకలి కేకలు వినిపించే పరిస్థితి తీసుకొచ్చారని మండిపడ్డారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో గురుకులాల్లో చదువుకుని ఎవరెస్ట్ శిఖరాలు అధిరోహించి, వందశాతం ఉత్తీర్ణత సాధించి విద్యార్థులు ప్రతిభ చాటారన్నారు. కానీ ఇప్పుడు అదే విద్యార్థులు గుప్పెడన్నెం కోసం నేడు గుండెలవిసేలా రోదిస్తున్నారు.. సిగ్గు సిగ్గు అని విమర్శించారు. ఇది పాలకుల పాపం కానీ.. విద్యార్థులకు శాపంగా మారిందని చెప్పారు. జాగో తెలంగాణ జాగో అని ప్రజలకు పిలుపునిచ్చారు.

# భగీరథమ్మ చెరువులో ఆక్రమణల కూల్చివేత

## ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి దిగిన హైడ్రా

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ ఖాజాగూడ భగీరథమ్మ చెరువులోని అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. బఫర్ జోన్ లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను కుల్చివేస్తున్నారు ఖాజాగూడా భగీరథమ్మ చెరువు ఆక్రమమణలపై స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఇటీవలే భగీరథమ్మ చెరువులోని ఆక్రమణలను పరిశీలించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. ఈ క్రమంలో డిసెంబర్ 31న బఫర్ జోన్ లో ఏర్పాటు చేసిన షెడ్ లు,ఆక్రమణలను కూల్చివేసింది.నాలుగు ఎకరాల్లో ఆక్రమంగా వేసిన ఫెన్సింగ్‌ను హైడ్రా సిబ్బంది తొలగించారు. 20కి పైగా దుకాణాలను తొలగించారు. నోటీసులు ఇచ్చిన 24 గంటల్లోనే దుకాణాలను ఎలా ఖాళీ చేయాలంటూ వ్యాపారుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో భారీ పోలీసు బందోబస్తు మధ్య ఆక్రమణలను తొలగిస్తోంది.

# భారీగా పెరిగిన మద్యం అమ్మకాలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

న్యూ ఇయర్ వేళ రాష్ట్రంలో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. నిన్న ఒక్కరోజే మద్యం అమ్మకాల ద్వారా రూ. 402 కోట్ల 62 లక్షల ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి సమకూరింది. డిసెంబర్ 31 నేపథ్యంలో నిన్నటి నుంచే బెవరేజ్ శాఖ నుంచి భారీగా కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఇప్పటికే మద్యం దుకాణాలకు భారీగా లిక్కర్ చేరింది. నిన్న 3,82,265 కేసుల లిక్కర్, 3,96,114 కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. ఇవాళ లిక్కర్ అమ్మకాలు మరింత పెరిగే అవకాశం ఉంది.

### అర్ధరాత్రి వరకు మద్యం షాపులు ఓపెన్

డిసెంబర్ 31న వైన్స్ షాపులు సమయ వేళలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అర్ధరాత్రి వరకు వైన్ షాపులు తెరిచి ఉంచేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అలాగే బార్‌లు, రెస్టారెంట్‌లు కూడా తెల్లవారుజామున 1:00 గంటల వరకు తెరిచి ఉంచేందుకు అనుమతి ఇచ్చింది ప్రభుత్వం. ఈ మార్పులను ధృవీకరిస్తూ ఎక్సైజ్ శాఖ శనివారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

# కేటీఆర్‌ను ఓ రెండు రోజులు ఎంజాయ్ చేయనీయండి

## కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆసక్తికర వ్యంగ్య వ్యాఖ్యలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆసక్తికర వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ రెండు రోజులు ఎంజాయ్ చేయనివ్వండి అని అన్నారు. కొత్త సంవత్సరం రోజు కేటీఆర్‌ను బాధ పెట్టకండి అని చెప్పారు. న్యూ ఇయర్ రోజు ఎంజాయ్ చేయనీయాలని అన్నారు. కేటీఆర్ గురించి 3, 4 వ తేదీల్లో చూద్దామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. జలసౌధలో మంగళవారం నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నల్గొండ పార్లమెంటు పరిధిలోని నీటిపారుదల ప్రాజెక్టులపై సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. నల్గొండ ప్రజల దశాబ్దాల కల ఎస్ఎల్‌బీసీప్రాజెక్ట్ అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్లు పనిచేయరని హెచ్చరించారు. కాంట్రాక్టర్ పని చేయకపోతే సంబంధిత మంత్రికి చెప్పాలన్నారు.

# 4న తెలంగాణ కేబినేట్ భేటీ

## రైతు భరోసా, పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులపై చర్చ

## యాదగిరిగుట్ట బోర్డు నియామకంపైనా చర్చకు అవకాశం

## సిఎం రేవంత్ అధ్యక్షతన సచివాలయంలో భేటీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణరాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జనవరి 4న సాయంత్రం 4గంటలకు సచివాలయంలో జరగనుంది. రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల స్వీకరణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్దిదారులకు సబ్సిడీ రేట్లతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేయాలన్న ప్రతిపాదనపై కేబినెట్ చర్చించనున్నట్లు సమాచారం. విద్యుత్ కమిషన్, బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికలపై చర్చించే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట దేవాలయానికి తితిదే తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటుపై మంత్రిమండలి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట ఆలయానికి 20 మందితో పాలక మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నూతన టూరిజం పాలసీపై కేబినెట్ ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. కొత్త టూరిజం పాలసీపై ఇటీవల అసెంబ్లీలోనూ చర్చించారు. కొత్త ఏడాది కానుకగా తెలంగాణ ప్రభుత్వం పలు హామీల అమలుకు సంబంధించి నిర్ణయం తీసుకోనుంది. అందులో భాగంగా జనవరి 4న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. సెక్రటేరియట్ లో సాయంత్రం 4 గంటలకు ఈ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. కేబినెట్ సమావేశంలో కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, బీసీ రిజర్వేషన్ లపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక, ఎస్సీ వర్గీకరణ, భూమిలేని నిరుపేదలకు రూ.12 వేల సాయం మొదలైన అంశాలపై చర్చించనున్నారు. ఇప్పటికే రైతు భరోసా, భూభారతి, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అసెంబ్లీలో చర్చించిన విషయం తెలిసిందే. సంక్రాతి కానుకగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. అందులో భాగంగా ఇటీవల ఉపముఖ్యంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన సబ్ కేబినెట్ భేటీ జరిగింది. కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, భూభారతి, నిరుపేదలకు 12 వేల ఆర్థిక సాయం తదితర అంశాలపై ఉపసంఘం సమావేశంలో చర్చించారు. మంత్రి వర్గ ఉపసంఘంలో చర్చించిన అంశాలను కేబినెట్ కు సిఫారసు చేశారు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సబ్ కేబినెట్ లో చర్చించిన అంశాలను అభిప్రా యాలను జనవరి 4న జరగబోయే కేబినెట్ పరిగణనలోకి తీసుకోనుంది. ఉపసంఘం సిఫారసుల ఆదారంగా చర్చించి ఈ అంశాలపై నిర్ణయం తీసుకోనున్నారు. కొత్త సంవత్సరం, సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రజలకు శుభవార్త చెప్పేందుకు మరికొన్ని పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ మొదలుపెట్టింది. జనవరి నాలుగున రాష్ట్ర ప్రజలకు దీనిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన జారీ చేయనుంది .

# రైతు భరోసాపై ఇంకా నిర్ణయించలేదు

## విధివిధానాలపై చర్చిస్తున్నాం: మంత్రి తుమ్మల

**ఖమ్మం, అక్షిత ప్రతినిధి :**

రైతు భరోసా మీద తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతు భరోసా మీద ఎలాంటి నిబంధనలు కానీ పంట వేయనటువంటి రైతులను తగ్గించటం కోసం చేసే ప్రయత్నం కానీ తమ ప్రభుత్వం ఇంత వరకు ఏ విధమైన ఆలోచన చేయలేదని అన్నారు. కేబినెట్ సబ్ కమిటీ కేవలం విధి విధానాల మీద చర్చించడం మాత్రమే చేశామన్నారు. సత్తుపల్లి శివారు వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ఏడాది పాలనలో రూ. 21 వేల కోట్ల రుణామాఫీ, రూ.7,625 వేల కోట్ల రైతు బంధు, రూ. 3 వేల కోట్ల రైతు భీమా ఇచ్చిందని ప్రకటించారు. సన్న ధాన్యానికి బోనస్ ఇచ్చామని స్పష్టం చేశారు. పంట వేసిన ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలనేదే స్థూలంగా తమ ప్రభుత్వం ఆలోచన అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ నిమిషం వరకు రైతు భరోసాపై ఎలాంటి నిర్ణయం చేయనటువంటి ప్రభుత్వంపై ప్రసార సాధనాల ద్వారా కానీ ప్రతి పక్షాలు దుష్ప్రచార చేసే ఆలోచన చేయొద్దని తెలిపారు. రైతు భరోసాపై తాము చేసిన చర్చల ఫలితాలను కేబినెట్‌లో పెడతామని అన్నారు. రైతు భరోసాపై కేబినెట్ నిర్ణయమే తుది నిర్ణయమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# సంక్రాంతికి ప్రత్యేక బస్సులు

## అప్పుడే ఏర్పాట్లు చేపట్టిన ఆర్టీసీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



సంక్రాంతి పర్వదినం సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారి కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. హైదరాబాద్ నుంచి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు కూడా ప్రత్యేక బస్సులను నడుపనుంది. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు 6,432 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. అందులో 557 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయం కల్పించింది. గతేడాది సంక్రాంతికి 4,484 ప్రత్యేక బస్సులు నడిపేందుకు ప్రణాళిక రూపొందించగా.. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో 5,246 బస్సులను నడిపింది. గత సంక్రాంతి అనుభవాల దృష్ట్యా ఈసారి 6,432 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. జనవరి 9 నుంచి 15 వరకు ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. హైదరాబాద్‌లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్‌బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు బయలుదేరనున్నాయి. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసేలా ప్రత్యేక అధికారులను ఆర్టీసీ నియమించింది. అమలాపురం, కాకినాడ, కందుకూరు, నర్సాపురం, పోలవరం, రాజమహేంద్రవరం, రాజోలు, ఉదయగిరి, విశాఖపట్నం, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, విజయవాడ, శ్రీశైలం, తిరుపతి, తదితర ప్రాంతాలకు ఈ బస్సులు నడుస్తాయి. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ నుంచి తిరుగు పయనమయ్యే వారి కోసం కూడా ప్రత్యేక బస్సులను సంస్థ ఏర్పాటు చేసింది. ఈ సంక్రాంతికి కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ నుంచి ఎలక్ట్రిక్ బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంచేలా ఎ÷–లాన్ చేస్తోంది. మహాలక్ష్మి పథకంలో భాగంగా సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం అమల్లో ఉంటుందని తెలిపింది. ప్రయాణ సమయంలో మహిళలు విధిగా జీరో టికెట్లను తీసుకోవాలని వివరించింది. ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్‌ను చేసుకోవాలని పేర్కొంది. ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ 040–69440000, 040–23450033 నంబర్లకు సంప్రదించాలని సూచించింది.

# దల్లేవాల్‌కు వైద్య సాయం

## మరింత గడువు కోరిన పంజాబ్ ప్రభుత్వం

## జనవరి 2కు విచారణ వాయిదా వేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

రైతుల డిమాండ్ల సాధనకై రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ గత 36 రోజులుగా అమరణ నిరహార దీక్ష కొనసాగిస్తున్నారు. దీంతో ఆయన ఆరోగ్యం రోజు రోజుకు క్షీణిస్తుండటం తో తగిన వైద్య సహాయం అందించాలని డిసెంబర్ 20న సుప్రీంకోర్టు పంజాబ్ సర్కార్ కి ఆదేశాలు జారీ చేసింది. దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించడానికి తమకు మరింత సమయం కావాలని ప్రభుత్వం కోరడంతో.. దానికి ఒప్పుకున్న న్యాయస్థానం తదుపరి విచారణను జనవరి 2వ తేదీకి వాయిదా వేసింది.అయితే, పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్లతో నవంబర్ 26 నుంచి జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ పంజాబ్– హర్యానా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం దగ్గర దీక్ష చేపట్టారు. దీంతో ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో తక్షణమే వైద్య సహాయం అందించాలని అత్యున్నత న్యాయస్థానం అక్కడి ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చింది. కానీ, దల్లేవాల్‌కు వైద్యం అందించడానికి వెళ్తే రైతు సంఘాలు అడ్డుకుంటున్నాయి.. కనీసం ఐవీ ఫ్లూయిడ్స్‌నైనా ఇవ్వడానికి అవకాశం రావడం లేదని సుప్రీంకోర్టు ముందు పంజాబ్ ప్రభుత్వం నిస్సహాయత వ్యక్తం చేసింది. కాగా, బలవంతంగా తరలిస్తే ఇరువైపులా ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని సుప్రీంకోర్టులో పంజాబ్ సర్కార్ తేల్చి చెప్పింది. దీనికోసం మరింత సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని అడగటంతో.. ప్రభుత్వం విన్నపం మేరకు కోర్టు మరో మూడు రోజుల గడువు ఇచ్చిందని పంజాబ్ ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ గుర్మీందర్ సింగ్ వెల్లడించారు. నిరసన తెలియజేస్తున్న రైతులతో అధికారులు చర్చలు కొనసాగిస్తున్నారు.. దల్లేవాల్‌ను సమీపంలోని తాత్కాలిక ఆసుపత్రికి తీసుకెళ్లడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.



# అడ్డగోలు హామీలతో ప్రజలను మోసం చేసిన రేవంత్‌రెడ్డి

## రైతులను రాబందుల్లా దోపిడీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. అన్ని వర్గాలను నట్టేట ముంచుతుందని బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రైతులకు రైతుబంధు డబ్బులు జమ చేయకపోగా కాంగ్రెస్ రాబందులు ఉల్టా రైతులనే దోపిడీ చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. జోగులాంబ జిల్లా ఐజ మండలంలో ఆర్డీఎస్ కెనాల్ కింద పండించిన వరి ధాన్యాన్ని గవర్నమెంట్ ఐకేపీ సెంటర్ల ద్వారా కొనుగోలు చేస్తున్నారు. చాలా చోట్ల మహిళా సమాఖ్య అధ్యక్షురాళ్ల అకౌంట్‌ను తమ గుప్పిట్లో పెట్టుకొని ఇదే అదనుగా ఐకేపీ సెంటర్ల దగ్గర కాంగ్రెస్ నాయకులు రైతులను పెద్ద ఎత్తున మోసం చేస్తున్నారు. క్వింటాల్‌కు నాలుగు కిలోల చొప్పున తక్కువ తూకం వేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఒక ఎకరం 30 క్వింటాలు దిగుబడి వస్తుంది.. కావున క్వింటాల్‌కి నాలుగు కిలోల చొప్పున తీసివేస్తే ఒక ఎకరం మీద రైతు రూ. 3500లు నష్టపోతున్నారు. మళ్లీ హమాలీ పేరిట క్వింటాల్ చొప్పున రూ. 46 వసూలు చేస్తున్నారు. ఈ లెక్క ప్రకారం సగటున ఒక ఎకరానికి ఐకేపీ సెంటర్ల ద్వారా గవర్నమెంట్‌కి విక్రయిస్తే రూ. 4880లు రైతులు నష్టపోతున్నామని ఇక్కడి రైతులు ఆవేదన చెందుతున్నారని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. కేసీఆర్ గవర్నమెంట్‌లో ఎకరాకు పెట్టుబడి సహాయంగా రూ. 5000 అందజేస్తే రేవంత్ రెడ్డి గవర్నమెంట్‌లో ఉల్టా ఎకరాకు రూ. 4880 నష్టపోతున్నారు. మొత్తం రైతుల నుండి దోచుకున్న సొమ్ము ఎకరాకు దాదాపు పదివేల రూపాయలన్న మాట! ఇట్ల గుట్టు చప్పుడు కాకుండా తెలంగాణ రైతులను ఇంకా ఎన్ని చోట్ల దోచుకుంటున్నారో ఈ కాంగ్రెసు కేడీలు! ఒక కన్నేసి ఉంచండి. రైతన్నలారా, తస్మాత్ జాగ్రత్త!! అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.



# అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ విజయవంతం... డీసీపీ రవి

వరంగల్, అక్షిత బ్యూరో:

మంగళవారం సుబేదారిలోని ఆసుంత భవన్ లో వరంగల్ పోలీస్, ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ సంయుక్తంగా ఆపరేషన్ స్మైల్ 11 కార్యక్రమంలో భాగంగా జనగాం వరంగల్ హనుమకొండ జిల్లాలలోని వివిధ శాఖల అధికారులతోనూ ఎన్జీవోల తోనూ సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశమునకు యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ పి వెంకన్న అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా హాజరైన అడిషనల్ డీసీపీ ఎం రవి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తప్పిపోయిన బాలలు బాల కార్మికులు హింస గురైన బాలలు వివిధ రకాల పిల్లలను చేరదీయడానికి ఆపరేషన్ స్మైల్ ఆపరేషన్ ముష్కరణ కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారన్నారు .దానిలో భాగంగానే ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని జనవరి 1నుండి 31 వరకు వరంగల్ హనుమకొండ జనగాం పోలీస్ కమిషనర్ పరిధిలో నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితోపాటు వివిధ లైన్ శాఖలను కలుపుకొని ఒక టీముగా 18 సంవత్సరాలు లోపు ఉన్న పిల్లలను సంరక్షించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా బాల కార్మికులు, తప్పిపోయిన పిల్లలు, హింస గురైన పిల్లలు భిక్షాటన చేయుచున్న పిల్లలు , అక్రమ రవాణా ,అనే





తదితర అంశాల పట్ల పనిచేస్తూ వారిని రెస్క్యూ చేసి సంబంధిత చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఏం,హెచ్,ఓ, అప్పయ్య డిఎస్పి జితేందర్,సిడబ్ల్యూసి చైర్ పర్సన్ కే వసుధ,మెంబర్ దామోదర్, ఉప్పలయ్య , సిడిపివో లు శ్రీదేవి, ప్రవీణ్ కుమార్, రవికాంత్ తో పాటు ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్ చైల్డ్ అడ్వకేసీ ఫోరం చైర్మన్ ఫాదర్ కోసి, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్లు, శ్వేతా, భాస్కర్ రవికుమార్, వరంగల్ హనుమకొండ జనగాం జిల్లాలలోని తొమ్మిది పోలీస్ డివిజనల్ నుండి ఎస్సైలు, కానిస్టేబుల్స్ తోపాటు వరంగల్ హనుమకొండ జనగాం జిల్లాల నుండి పోలీస్ లేబర్ డిపార్ట్మెంట్ ,ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కార్మిక శాఖ అధికారులు , ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్, ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, మై చార్జెస్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ జన్ను క్రాంతి పి శిరీష,జమున,జగన్ ,ఆంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ సిబ్బంది శ్రీనివాస్ సోమియోద్దీన్ రామారావు భాగ్యలక్ష్మి, సంస్థ ఫీడ్లు కోఆర్డినేటరీ ఈ సుదర్శన్ మేనేజర్ ఎం అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో కొత్త ఉత్సాహం కొనసాగాలి

### -రఘునాథపాలెం మండల ప్రెసిడెంట్ యూత్ కాంగ్రెస్ భూక్యా చిన్నయ్య నాయక్

ఖమ్మం /అక్షిత బ్యూరో :



కొత్త ఏడాది కొత్త ఆశలు కొత్త కోరికలు కొత్త లక్ష్యాలు కొత్త ఆశయాలు కొత్త నిర్ణయాలు కొత్త ఉత్సాహంతో కలకాలం ఉండాలని కోరుకుంటున్నట్లు రఘునాథ పాలెం మండల ప్రెసిడెంట్ యూత్ కాంగ్రెస్ భూక్యా చిన్నయ్య నాయక్ ఆకాంక్షించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు 2025 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇంటింటా ఆనందాలు ప్రతీ కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## మండలి సమావేశం జరపకపోవడం బాధాకరం

### సిఎం రేవంత్ రెడ్డికి మధుసూధనాచారి లేఖ

హైదరాబాద్, అక్షిత బ్యూరో :

దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలిపే క్రమంలో మండలి సమావేశం ఏర్పాటు చేయకపోవడం విచారకరమని తెలుపుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి బహిరంగ లేఖ రాశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలిపేందుకు శాసన మండలిని సమావేశపరచకపోవడం భాధాకరమని మధుసూదనాచారి తన లేఖలో పేర్కొన్నారు. పెద్దల సభకు సుదీర్ఘ కాలం పని చేసిన మన్మోహన్ సింగ్‌కు రాష్ట్రంలోని పెద్దల సభ సంతాపం తెలిపితే సముచితంగా ఉండేదని ఆయన తెలిపారు. ఇది తన అభిప్రాయం కాదు శాసనమండలి హృదయ వేదన అని మధుసూదనాచారి పేర్కొన్నారు. శాసన మండలిని చిన్న చూపు చూడటం తగదు. భవిష్యత్‌లో ఇలాంటి తప్పులు పునరావృతం కాకూడదు అని రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే మధుసూదనాచారి సూచించారు.

## అమరావతిలో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణం

### కోటి విరాళం అందచేసిన వైద్య దంపతులు

అమరావతి, అక్షిత బ్యూరో :

రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరుకు సమీపంలో నిర్మించనున్న క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి ఎన్ ఆర్ ఐ డాక్టర్ సూరపనేని వంశీకృష్ణ, డాక్టర్ ప్రతిభ దంపతులు రూ. కోటి విరాళం ఇచ్చారు. పల్నాడు జిల్లా అమరావతి మండలం, అత్తలూరు గ్రామానికి చెందిన ఈ దంపతులు సోమవారం సచివాలయంలో సిఎం చంద్రబాబు నాయుడును కలిసి కోటి రూపాయల అందించారు. పేదల వైద్యం కోసం పెద్ద మనసుతో ముందుకొచ్చిన వంశీకృష్ణ, ప్రతిభ దంపతులను చంద్రబాబు అభినందించారు. రాజధాని అమరావతి నిర్మాణంలోనూ ఎన్ఆర్ఐలు పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. చెక్కును హిందూపురం ఎమ్మెల్యే, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్ బాలకృష్ణకు చంద్రబాబు అందజేయనున్నారు. రాజధానిలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి ప్రభుత్వం 15 ఎకరాలు కేటాయించింది. ఇటీవల క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని ఆసుపత్రి చైర్మన్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పరిశీలించారు. స్థలం వద్ద విద్యుత్ హై టెన్షన్ తీగలను తొలగిస్తే ఆసుపత్రి నిర్మాణ పనులు మొదలు పెడతామని అన్నారు. ఈ నేపథ్యంలో వంశీకృష్ణ,ప్రతిభ దంపతులు సిఎం కు విరాళం అందజేశారు. చంద్రబాబును కలిసిన వారిలో డాక్టర్ ప్రతిభతో పాటు ఆమె తండ్రి నూతలపాటి ఉన్నారు.

## స్మార్ట్ కిడ్జ్‌లో వెల్లివిరిసిన న్యూ ఇయర్ సంబురం

### -కేక్ కటింగ్ నృత్యాలతో సందడే సందడి

### -న్యూ ఇయర్ అక్షరాలతో తీర్చిదిద్దిన రంగవల్లులు

ఖమ్మం/అక్షిత బ్యూరో :




ఖమ్మం నగరం స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో మంగళవారం 2025






నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ పాఠశాల చిన్నారులు సంబురాలు జరిపారు. ఎన్నో ప్రత్యేకతలు ఉన్న 2025 సమాజంలో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ ఆనందోత్సవాలతో వేడుకలు జరిపారు. పాఠశాల ఆవరణమంతా రంగురంగుల రంగవల్లులతో తీర్చిదిద్ది న్యూ ఇయర్ కు ఘన స్వాగతం పలికారు. బెలూన్లతో కేరింతలు కొడుతూ నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా గడిపారు. తొలుత పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య న్యూ ఇయర్ కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హ్యాపీ న్యూ ఇయర్ అంటూ చిన్నారులు నృత్యాలతో మిఠాయిలు పంచుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ 2025 నూతన సంవత్సరానికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని మ్యాథమెటికల్ లాజిక్ పరంగా 2025 ప్రత్యేకతను సంతరించుకుందని వివరించారు. నూతన సంవత్సరంలో సమాజమంతటా సంక్షేమ వెలుగులు వెల్లివిరియాలని విద్యార్థులు ఉన్నత స్థాయిలో చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొండాపూర్ అపార్ట్‌మెంటులో అగ్నిప్రమాదం

### సకాలంలో మంటలు ఆర్పడంతో తప్పిన ముప్పు

హైదరాబాద్, అక్షిత బ్యూరో :

హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో మంగళవారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. రాజరాజేశ్వరీ కాలనీ గెలాక్సీ అపార్ట్‌మెంట్‌లోని 9వ అంతస్తులో ఉన్న ఎ÷-లాట్‌లో మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో ప్లాట్‌లో ఎవరూ లేకపోవడంతో ముప్పు తప్పింది. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కొండాపూర్‌లోని గేలక్సీ అపార్ట్‌మెంట్స్ 9వ అంతస్తులో మంటలు చెలరేగాయి. గ్యాస్ సిలిండర్ పేలడంతో మంటలు వ్యాపించినట్లుగా స్థానికులు చెబుతున్నారు. మహిళ బాల్కనీలో ఉండటంతో ప్రమాదం తప్పింది ఇంట్లో వంట చేస్తున్న సమయంలో గ్యాస్ సిలిండర్ లీక్ అయ్యి మంటలు వ్యాపించాయి. ఈ ఘటన జరిగిన సమయంలో ఇంట్లో ఉన్న నలుగురు కుటుంబ సభ్యులు ఉన్నారు. ఎగిసిపడుతున్న మంటలను చూసి భయభ్రాంతులకు గురై ఇంట్లో ఉన్నవారు కిందకు వచ్చేశారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం సంభవించింది. ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. . ఘటనస్థలికి అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లోని బాలాపూర్ పరిధిలో మంగళవారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. బిస్మిల్లా కాలనీలోని ప్లాస్టిక్ గోదాంలో మంటలు చెలరేగాయి. మంటలు భారీగా ఎగసిపడుతున్నాయి. ఘటనస్థలికి అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళలనకు గురయ్యారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందనే దానిపై పోలీసులు విచారణ చేపట్టారు. పక్కనున్న వారిని అక్కడ నుంచి దూరంగా పంపించి వేస్తున్నారు.



## హనుమకొండ కాజీపేటలో తనిఖీలు చేపట్టిన యాంటీ డ్రగ్స్ టీం



వరంగల్, అక్షిత బ్యూరో:

నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ వరంగల్ కమిషనరేట్ పోలీసులు మరింత అప్రమత్తమైనారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆదేశాల మేరకు యాంటీ డ్రగ్స్ టీం పోలీసులు, డాగ్ స్క్వాడ్,స్థానిక పోలీస్ అధికారుల కల్సి హనుమకొండ బస్టాండ్ తో పాటు, కాజీపేట రైల్వే స్టేషన్ లో ముమ్మర తనిఖీ లు చేపట్టారు. ఈ తనిఖీల్లో పోలీసులు అనుమానిత ప్రయాణికుల బ్యాగులను పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఆర్. ఐ శివకేశవులు,కాజీపేట, హనుమకొండ ఇన్స్ స్పెక్టర్లు సుధాకర్ రెడ్డి, సతీష్ తో పాటు యాంటీ డ్రగ్స్ బృందం అధికారులు పాల్గొన్నారు.

## సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు

### -నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ



ఖమ్మం /అక్షిత బ్యూరో :

హైదరాబాద్ ఖమ్మం భద్రాచలం మణుగూరు తదితర ప్రాంతాలలో సఖీ జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు పౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచార సంప్రదాయాలకు ప్రతీక నూతన సంవత్సరం. దేశంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో భోగభాగ్యాలతో సిరి సంపదలతో తులతూగాలని సఖి జాతీయ మహిళా మండలి తరఫున కోరుకున్నారు. భారతదేశంలోని ప్రజలు పాడిపంటలతో రైతాంగం వ్యవసాయ కూలీలు సంతోషంగా ఉండాలని వివిధ డిపార్ట్మెంట్లలో ప్రభుత్వ ఉద్యోగాలు చేసేవారు ప్రైవేటు ఉద్యోగాలు చేసేవారు తమ బాధ్యతలలో సంతోషాలతో నిండి ఉండాలని వికలాంగులు వితంతువులు అవ్వ తాతలు పారిశ్రామికవేత్తలు రాజకీయ నాయకులు అందరూ దేశ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించాలని సఖీ జాతీయ మహిళా మండలి తరఫున కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

## డ్రగ్స్ వ్యతిరేక ప్రచారంలో సినీతారలు

### ఆలోచింప చేసేలా ప్రభాస్ సందేశం

హైదరాబాద్, అక్షిత బ్యూరో :

డ్రగ్స్‌పై సినీతారలు స్పందించాలన్న ఇసెం సూచన మేరకు పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ అవగాహన వీడియో ఇపుడు ఆలోచింపజేస్తుంది. మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ రెబల్ స్టార్ ప్రభాస్ ఇచ్చిన సందేశం ఇపుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. 'లైఫ్ లో మనకి బోలెడన్ని ఎంజాయ్ మెంట్స్ ఉన్నాయి.. కావలసినంత వినోదం ఉంది.. మనల్ని ప్రేమించే మనుషులు.. మన కోసం బ్రతికే మనవాళ్ళు మనకి ఉన్నప్పుడు.. ఈ డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్?.. ఈరోజు నుండి డ్రగ్స్ కి గుడ్ బై చెప్పండి.. మీకు తెలిసిన వారెవరైనా డ్రగ్స్ కి బానిసలైతే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వగలరు'అంటూ ప్రభాస్ తెలిపారు. అయితే, డ్రగ్స్ రహిత సమాజం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ మహా కార్యంలో టాలీవుడ్ హీరోలు, హీరోయిన్స్ తమ సందేశాలను వీడియోల ద్వారా తెలుపుతున్నారు. అయితే, మరికొన్ని గంటల్లో 2024కు ఎండ్ కార్డ్ పడనుంది. కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు అందరిలో ఉత్సాహం మొదలైంది. ఈ క్రమంలో ప్రభుత్వం, పోలీసులు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఎందుకంటే, తాగి నడుపుతూ ప్రమాదాలు, డ్రగ్స్ తీసుకుని అత్యాచారాలు ఎక్కువ అవుతున్నాయి. కనుకే, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, నడుచుకోవాలని జాగ్రత్త చెబుతూ.. హెచ్చరిస్తున్నారు.

## కిష్టాపురం ఎస్సి గురుకులంలో విషాదం

### ఉరేసుకుని విద్యార్థి సాయివర్ధన్ మృతి

ఖమ్మం అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా కిష్టాపురం ఎస్సి గురుకులంలో విషాదం చోటుచేసుకుంది. ఇంటర్ విద్యార్థి సాయివర్ధన్ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. సూసైడ్ నోటు ఎటువంటిది లభించలేదని పోలీసులు వెల్లడించారు. సాయివర్ధన్ స్వస్థలం ముదిగొండ అని పోలీసులు తెలిపారు. సోమవారం సదరు విద్యార్థి ఇంటి నుంచి కళాశాలకు వచ్చినట్టు సమాచారం. గతంలో సంగారెడ్డి మండలం కొత్లాపూర్ జ్యోతిబాపులే గురుకులంలో స్వాతి అనే విద్యార్థిని గత నెలలో ఆత్మహత్య చేసుకున్న విషయం విధితమే. గురుకులాల్లో రోజుకో సంఘటన బయటకు వస్తోంది. పలు గురుకులాల్లో భోజనం చేసిన తరువాత విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. గతంలో గురుకులాల్లో విద్యార్థులను పాములు కాటేసిన విషయం వెలుగులోకి వచ్చింది.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

## సంపాదకీయం...

# ట్రంప్ సుంకాల బెదిరింపులు- పర్యవసానాలు



**అధిక సుంకాలను విధిస్తానంటూ ట్రంప్ తక్కిన దేశాలను బెదిరిస్తున్నాడు. మొదట బ్రిక్స్ దేశాలను బెదిరించాడు. ఆ దేశాలు గనుక డాలర్ మాధ్యమంలో వ్యాపారం చేయడం మానుకుంటే వాటి సరుకులపై అమెరికాలో 100 శాతం దిగుమతి సుంకం విధిస్తానని ప్రకటించాడు. ఆ తర్వాత వంతు యూరోపియన్ యూనియన్ (ఇ.యు) దేశాలది. 2023లో ఆ దేశాలు అమెరికాకు చేస్తున్న ఎగుమతులు అమెరికా నుండి చేసుకుంటున్న దిగుమతుల కన్నా 208.7 బిలియన్ డాలర్ల మేరకు ఎక్కువగా ఉన్నాయి. అంటే వాటితో అమెరికా వాణిజ్యం లోటులో ఉంది. అందుచేత ఆ దేశాలు గనుక అమెరికా నుండి ముడిచమురు, సహజ వాయువు కొనుగోళ్ళను పెంచకపోతే ఆ దేశాల నుండి అమెరికాకు వచ్చే దిగుమతుల మీద సుంకాలను పెంచుతానని హెచ్చరించాడు.**

ఇవిగాక ప్రపంచంలో ఏ దేశం నుండి అయినా అమెరికాకు దిగుమతయ్యే సరుకులన్నింటి మీదా 10 శాతం సుంకం పెంచుతానని, ప్రత్యేకించి చైనా నుండి వచ్చే దిగుమతుల మీద 60 శాతం పెంచుతానని ప్రకటించాడు. 2023లో చైనా నుండి అమెరికాకు దిగుమతయ్యే సరుకులు ఎగుమతులకన్నా 279.4 బిలియన్ డాలర్ల మేరకు ఎక్కువగా ఉన్నాయి. 2018లోనైతే అవి 418 బిలియన్ డాలర్లు అధికంగా ఉన్నాయి. అప్పటి నుంచి కొంత తగ్గినా, ఇంకా చైనాతో అమెరికా వాణిజ్య లోటు గణనీయంగానే ఉంది. ఇలా విధించే అధిక సుంకాల ఫలితంగా ఆర్థిక రంగంలో ముఖ్యమైన పరిణామాలు జరుగుతాయి. ఇప్పటికీ ఇ.యు దేశాలు ఇంకా రష్యన్ ముడిచమురు, సహజ వాయువు దిగుమతుల మీద కొంతవరకూ ఆధారపడుతూనే వున్నాయి. అది కూడా లేకుండా మొత్తం అమెరికా నుండే కొనుగోలు చేస్తే అప్పుడు దానివలన ఇ.యు దేశాల్లో చమురు ధరలు ఏమీ పెరగకపోవచ్చు. కాని అమెరికాలో పెట్రోలు, సహజ వాయువు ధరలు కనీసం 30 శాతం పెరుగుతాయి. ఇయు దేశాలు అదనంగా కొనుగోళ్ళు పెంచిన ఫలితంగా అమెరికన్ చమురు డిమాండ్ పెరుగుతుంది. ముడి చమురు అంతర్జాతీయ ధరలు ఒకే విధంగా ఉంటాయి గనుక ఇ.యు లో దాని ప్రభావం ఉండదు. కాని అమెరికా వద్ద చమురు నిల్వలు తగ్గిపోయి, ఆ దేశంలో పెరిగే డిమాండ్‌ను తట్టుకోవడానికి అక్కడ ధరలు పెరుగుతాయి. ఇలా పెరిగిన డిమాండ్‌ను తట్టుకోవడానికి అమెరికా తన చమురు ఉత్పత్తిని అందుకు తగినట్టు పెంచుతుందని ట్రంప్ ప్రకటించాడు. కాని అమెరికాలో చమురు ఉత్పత్తి వ్యాపారం అంతా ప్రైవేటు రంగంలోనే ఉంది. చమురు ఉత్పత్తిని పెంచాలంటే ప్రైవేటు కార్పొరేట్లు అందుకు అదనంగా పెట్టుబడులు పెట్టాలి. అది అంత తేలికేమీ కాదు. ముడిచమురు, సహజ వాయువులను వెలికి తీయడం అనేది పర్యావరణ సమస్యను పెంచుతుంది. పర్యావరణ సమతుల్యతను నిలబెట్టడానికి అమెరికా ఆమోదించిన పరిమితులను ఉల్లంఘించడం అంత సులభసాధ్యం ఏమీ కాబోదు. దానిని దృష్టిలో ఉంచుకునే ప్రైవేటు పెట్టుబడిదారులు అదనపు పెట్టుబడులను పెట్టడానికి అంత ఉత్సాహాన్ని చూపకపోవచ్చు. అదే విధంగా బ్రిక్స్ దేశాల మీద 100 శాతం సుంకాన్ని అదనంగా విధించడం వలన ఆ దేశాలు దానికి ప్రతీకారంగా తీసుకునే చర్యలు అమెరికన్ ఎగుమతులను దెబ్బ తీసే అవకాశం ఉంది. అయితే ప్రస్తుతానికి ఇవన్నీ ఇంకా ఆచరణ రూపం దాల్చలేదు. కాని అన్ని దిగుమతులపైనా 10 శాతం సుంకం పెంపు అనే ప్రతిపాదన, చైనా దిగుమతుల మీద 60 శాతం సుంకం పెంపు ప్రతిపాదన కార్యరూపం ధరించడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ చర్యల పర్యవసానాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మీద ఏ విధంగా ఉండబోతున్నాయో ఇప్పుడు చూద్దాం. కాస్సేపు ఈ రెండు చర్యలకూ తక్కిన దేశాల నుండి ప్రతీకార చర్యలు ఉండవనే అనుకుందాం. బైట దేశాల దిగుమతుల మీద సుంకాలు పెరిగితే వాటి ధరలు అమెరికాలో పెరుగుతాయి. అప్పుడు వాటికి బదులు అమెరికన్ ఉత్పత్తులనే కొనుగోలు చేయడానికి అక్కడి ప్రజలు మొగ్గు చూపుతారు. దానివలన అమెరికన్ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతుంది. ఆ డిమాండ్‌ను అందుకోడానికి వీలుగా అమెరికన్ కంపెనీలు తమ ఉత్పత్తిని పెంచవలసి వుంటుంది. దాని పర్యవసానంగా అమెరికాలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అదే సమయంలో దిగుమతుల మీద సుంకాలు పెంచినందువలన వాటి ధరలు పెరుగుతాయి. దాని ఫలితంగా అమెరికన్ ప్రజల కొనుగోలుశక్తి దెబ్బ తింటుంది. అది ఉపాధి అవకాశాలు తగ్గిపోవడానికి దారి తీస్తుంది. ద్రవ్యోల్బణాన్ని తగ్గించడానికి ట్రంప్ ప్రభుత్వం గనుక 'పొదుపు' చర్యలు చేపట్టడం కూడా జరిగితే (అంటే ప్రజా సంక్షేమం మీద ఖర్చు తగ్గిస్తే) ప్రజల కొనుగోలు శక్తి ఇంకా బాగా తగ్గుతుంది. దాని వలన ఉపాధి ఇంకా ఎక్కువగా దెబ్బ తింటుంది. అయితే, రెండోవైపు దిగుమతుల మీద సుంకాలు పెంచినందువలన దేశీయ ఉత్పత్తులకు డిమాండ్ పెరిగి దాని వలన ఉపాధి అవకాశాలు పెరుగుతాయి గనుక నికరంగా అమెరికాలో అటు ఉత్పత్తి, ఇటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అనుకుందాం. అయితే తక్కిన ప్రపంచంలో పరిణామాలు వేరేగా ఉంటాయి. అమెరికా విధించిన సుంకాల పెంపు వలన ఆ దేశాల నుండి అమెరికాకు జరిగే ఎగుమతులు తగ్గుతాయి. ఆ మేరకు తమ తమ దేశాల్లో డిమాండ్‌ను పెంచే చర్యలు చేపట్టడం సాధ్యపడదు కనుక ఆ దేశాల్లో ఉపాధి అవకాశాలు తగ్గుతాయి. నయా ఉదారవాద చట్రంలో చైనా మినహా తక్కిన దేశాలన్నీ ఉన్నాయి కనుక ఆ దేశాల ప్రభుత్వాలు తమ తమ దేశాల్లో డిమాండ్‌ను పెంచడానికి కావలసిన చర్యలను చేపట్టడం సాధ్యపడదు. అలా డిమాండ్‌ను పెంచాలంటే ప్రభుత్వం చేసే వ్యయాన్ని పెంచాలి. అందుకు తమ దేశ ద్రవ్యలోటునైనా పెంచాలి. లేదా పెట్టుబడిదారుల మీద అదనపు పన్నులనైనా వేయాలి. కాని ఈ రెండు రకాల చర్యలనూ అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి అంగీకరించదు. అయినా దానిని లెక్క చేయకుండా ఏ దేశమైనా వ్యయాన్ని పెంచడానికి చర్యలు చేపడితే ఆ దేశం నుండి ద్రవ్య పెట్టుబడి క్షణాల్లో బైటకు తరలిపోతుంది. దాని ఫలితంగా ఆ దేశపు ఆర్థిక వ్యవస్థ అస్థిరతకు లోనౌతుంది. నిజానికి అమెరికాలో దిగుమతి సుంకాల పెంపు అనేది కూడా ఎంతో కొంత మేరకు నయా ఉదారవాద చట్రానికి భిన్నమైన చర్యగానే చెప్పవచ్చు. అటువంటి చర్యలను అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి కొంత వరకూ సహిస్తుంది. అదే గనుక ఏ దేశమైనా పెట్టుబడుల సంచారం మీద ఆంక్షలు విధిస్తే ఏ మాత్రమూ సహించదు. అందుకే ట్రంప్ పెట్టుబడుల కదలికలను నియంత్రించే విషయంలో ఒక్కమాట కూడా అనలేదు. చైనా పరిస్థితి పూర్తిగా భిన్నం. నిజానికి కొంతకాలంగా అమెరికన్ ప్రభుత్వాలు తమ దేశంలోకి వచ్చిపడుతున్న చైనా ఉత్పత్తుల తాకిడి నుంచి తమ దేశాన్ని కాపాడుకోడానికి చర్యలు తీసుకుంటూనే వున్నాయి. అందుకే అమెరికాకు చైనా దిగుమతులు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. అయితే దాని ప్రభావాన్ని వీలైనంత మేరకు తగ్గించడానికి చైనా తన దేశీయ మార్కెట్ ను విస్తరించుకుంటోంది. ఇలా చైనా చేయగలగడానికి కారణం చైనా ఆర్థిక వ్యవస్థ, అందులో ఎన్ని రకాల మార్పులు జరిగినా, ఇప్పటికీ ప్రధానంగా ప్రభుత్వ నియంత్రణలో నడిచే వ్యవస్థగానే కొనసాగుతోంది. అక్కడ రాజకీయ నిర్ణయాలకు లోబడి ఆర్థిక వ్యవహారాలు సాగుతాయి.

## పౌర హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది:



**నడిగూడెం, అక్షిత న్యూస్ :**

పౌర హక్కులకు భంగం కలిగించకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉన్నదని నడిగూడెం యస్ఐ జి. అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం నడిగూడెం గ్రామంలో పౌర హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ జి అజయ్ కుమార్, ఏపిఎం రామలక్ష్మి, ఇంచార్జ్ ఆర్ఐ గోపాలరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీను, విద్యుత్ లైన్ మెన్ కాసాని శ్రీను, పిఎస్ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లయ్య, అంగన్వాడీ టీచర్లు స్వర్ణ కుమారి, కొండలమ్మ, శకుంతల, సవిత, కవిత, ఆశా కార్యకర్తలు లక్ష్మి, సునీత, సైదా, గ్రామ ప్రజలు, రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అభినందించిన ప్రిన్సిపల్

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలు కీర్తన ,ప్రసన్న,రిషిత,శృతి, వైష్ణవి తేజ, సంధ్య, సుమలు సీఎం కప్ స్టేట్ లెవెల్ హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడిల్ సాధించారు. ఈరోజు పాఠశాలలో క్రీడాకారులను మరియు వారిని తీర్చిదిద్దిన కోచ్ సరస్వతిని ప్రిన్సిపాల్ సరిత మరియు కళాశాల అధ్యాపకుల బృందం అభినందించారు. మునుముందు మరింత ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.



## విద్యుత్ రంగ కార్మికులు ఇంజనీర్ల పోరాటానికి ఆర్టీసీ కార్మికుల సంఘీభావం

### -విద్యుత్ రంగాన్ని కాపాడుకుందాం - పోరాడే కార్మికులకు అండగా ఉందాం

### -ఖమ్మంలో బ్యాడ్జీలు ధరించి సంఘీభావం తెలిపిన ఆర్టీసీ కార్మికులు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

విద్యుత్తు రంగంలో ప్రైవేటీకరణ విధానాల్ని నిరసిస్తూ విద్యుత్ రంగాన్ని పరిరక్షించాలని విద్యుత్తు కార్మికులు ఇంజనీర్లు చేస్తున్న పోరాటం జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ వారి పోరాటానికి సంఘీభావంగా ఆర్టీసీ ఖమ్మం డిపో ఉద్యోగులు సంఘీభావ బ్యాడ్జీలు ధరించారు. మంగళవారం ఉదయం మొదటి షిఫ్టు నుండే ఆర్టీసీ ఉద్యోగులు సంఘ సంఘీభావ బ్యాడ్జిలు ధరించారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు అనుబంధం) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో కమిటీ అధ్యక్షులు పగిళ్లపల్లి నరసింహారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ ఖమ్మం రీజియన్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు గుండు మాధవరావు కార్యదర్శి పిట్టల సుధాకర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవరావు సుధాకర్ లు మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ చండీగఢ్ రాష్ట్రాలలో పోరాటం చేస్తున్న విద్యుత్ కార్మికుల పోరాటాన్ని విచ్ఛిన్నం చేయడం కోసం ప్రత్యామ్నాయంగా పక్కనే ఉన్న పంజాబ్ హర్యానా హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల నుండి కార్మికులను తెప్పించటానికి చేసిన ప్రయత్నం అక్కడి కార్మికులు నిరాకరించడంతో విఫలమైందన్నారు. ఉత్తరప్రశ్ చండీగఢ్ రాష్ట్రాల్లోని విద్యుత్ కార్మికుల పోరాటాన్ని అణచివేయాలని చూస్తే తాము సమ్మెలోకి దిగుతామని హెచ్చరించిన విషయం కార్మికవర్గం గమనించాలన్నారు. పంజాబ్ హర్యానా హిమాచల్ ప్రదేశ్ కార్మికులు పోరాడే కార్మికులకు అండగా నిలిచారని వారి స్ఫూర్తిని ప్రశంసిస్తూ జేజేలు పలికారు. తెలంగాణ ఆర్టీసీ లోనూ తోటి విద్యుత్ కార్మికుల పోరాటానికి సంఘీభావం ప్రకటించి మేముసైతం మీ పోరాటానికి అండగా ఉన్నామని చెప్పిన ఆర్టీసీ కార్మికులందరికీ అభినందనలు తెలియజేశారు. విద్యుత్ రంగంలో ప్రైవేటీకరణ విధానాలను విరమించుకోవాలని చండీఘడ్ విద్యుత్ కార్మికులపై ఎస్మాను ఎత్తివేయాలని విద్యుత్తు జనరేషన్ ట్రాన్స్ మిషన్ డిస్ట్రిబ్యూషన్ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించవద్దని విద్యుత్ చట్ట సవరణ బిల్లు 2022ను రద్దు చేయాలని రైతు కార్మిక ఉద్యోగుల ఐక్య పోరాటాలు వర్ధిల్లాలని ఈ సందర్భంగా కార్మికులు నినదించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు గడ్డం వెంకటయ్య సిరిపురపు సీతారామయ్య,ఎం బుడిగం శ్రీను యండి గౌస్ పాషా సీతమ్మ స్వరూపరాణి రమణకుమారి కిరణ్,అయోధ్య సత్యావతి ధనలక్ష్మి శైలజ సుల్తానా పద్మావతి రాధ మల్లికార్జున్ ఎం జ్యోతి బాబు యాదగిరి మీసాల రవి సత్యనారాయణ యాకూబ్ బీ లాజర్ వీరయ పాల్గొన్నారు.

## ఈఈ లక్ష్మణ్ బాబు సస్పెండ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నీటిపారుదల శాఖ నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఈఈ లక్ష్మణ్ బాబును సస్పెండ్ చేస్తు రాష్ట్ర భారి నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్రెడ్డి హైదరాబాదులోని జల సౌధలో మంగళవారం జరిగిన నీటిపారుదల శాఖ సమీక్ష సమావేశంలో ఆదేశించారు. ఈఈ లక్ష్మణ్ బాబుపై ఫిర్యాదు చేసిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ నీటి పారుదల శాఖ సిఈ అజయ్ లుఎత్తిపోతల పథకాల పనులలో అలసత్వం, స్థానికంగా అందుబాటులో ఉండకుండా నీటిపారుదల వ్యవహారంపై లక్ష్మణ్ బాబు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇటీవల ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న విషయం మంత్రి దృష్టికి తీసుకుపోవటంతో వెంటనే స్పందించి సస్పెండ్ చేశారు.



## కొండాపూర్ పరిధి రాజరాజేశ్వరి కాలనీలో సిలిండర్ పేలి ప్లాట్ దగ్ధం...

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

కొండాపూర్ పరిధిలోని రాజరాజేశ్వరి కాలనీలో గెలాక్సీ అపార్ట్మెంట్ లో తొమ్మిదవ ఫ్లోర్ లో గ్యాస్ లీకేజ్ వల్ల ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైన ప్లాట్ సకాలంలో వేగవంతంగా మంటలు ఆర్పి భారీ ప్రమాదం అదుపు చేసిన ఫైర్ సిబ్బంది. ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



## హ్యాట్రిక్ సెంచరీలతో చెలరేగిన మయాంక్ అగర్వాల్

**అక్షిత ప్రతినిధి :**

విజయ్ హజారే టోర్నీలో కర్ణాటక కెప్టెన్ మయాంక్ అగర్వాల్ జోరు కొనసాగుతోంది. పంజాబ్, అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌ల్లో సెంచరీలు సాధించిన మయాంక్ ఇప్పుడు మూడో సెంచరీని నమోదు చేశాడు. హైదరాబాద్‌తో అహ్మదాబాద్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన కర్ణాటక ఓపెనర్‌గా మైదానంలోకి వచ్చిన మయాంక్ అగర్వాల్ అద్భుత బ్యాటింగ్‌ను ప్రదర్శించాడు. ఆరంభం నుంచే తన భీకర బ్యాటింగ్‌తో దృష్టిని ఆకర్షించిన వెటరన్ ఆటగాడు 112 బంతుల్లో 2 సిక్సర్లు, 15 ఫోర్లతో 124 పరుగులు చేశాడు. దీంతో ప్రస్తుత విజయ్ హజారే టోర్నీలో వరుసగా మూడు సెంచరీలు బాదిన హీరో అయ్యాడు. అంతకుముందు పంజాబ్‌పై 127 బంతుల్లో 139 పరుగులు చేశాడు. అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో 45 బంతుల్లో అజేయంగా 100 పరుగులు చేశాడు. ఇప్పుడు మూరంకి కూడా హైదరాబాద్ పై టోటల్ కలెక్ట్ చేసింది.



# విమర్శలు ఎదుర్కొంటున్న ప్రముఖ ఆటగాళ్లు

## ప్రసిద్ధ ఆటగాళ్లకు కలిసిరాని 2024

**అక్షిత ప్రతినిధి :**

2024 చాలా మంది స్టార్ క్రికెటర్లకు వారి ప్రదర్శన పరంగా విమర్శలు ఎదుర్కొంటున్నారు. వీరిలో భారత దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతోపాటు ఇతర ప్రసిద్ధ ఆటగాళ్లు ఉన్నారు. ఈ ఆటగాళ్ళు 2024లో వారి ప్రదర్శనతో అభిమానులను నిరాశపరచడమే కాకుండా, అవసరమైనప్పుడు తమ జట్టుకు సహాయం చేయలేక చేతులెత్తేశారు. ఈ క్రికెటర్లు 2025లో బలమైన పునరాగమనం చేస్తారని ఆశిద్దాం. భారత దిగ్గజ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీకి ఈ ఏడాది పీడకలలా మారింది. అతను మొత్తం మూడు ఫార్మాట్లలో 32 ఇన్నింగ్స్‌లలో 655 పరుగులు మాత్రమే చేశాడు. అతని సగటు 21.83గా ఉంది. ఈ సమయంలో అతను ఒక సెంచరీ, రెండు అర్ధసెంచరీలు మాత్రమే చేశాడు. భారత కెప్టెన్ రోహిత్ శర్మ పరిస్థితి కూడా అలాగే ఉంది. రోహిత్ శర్మ ఈ ఏడాది అన్ని ఫార్మాట్లలో కలిపి 28 మ్యాచ్‌లు ఆడి మొత్తం 1154 పరుగులు చేశాడు. అతని బ్యాట్ నుంచి కేవలం రెండు సెంచరీలు మాత్రమే వచ్చాయి. అతను ఖచ్చితంగా ఈ సంవత్సరం భారతదేశాన్ని టీ20 ప్రపంచ ఛాంపియన్‌గా నిలబెట్టాడు. అయితే, రోహిత్ తన బ్యాటింగ్‌లో మాత్రం కష్టపడుతున్నాడు. భారత కెప్టెన్ రోహిత్ శర్మ పరిస్థితి కూడా అలాగే ఉంది. రోహిత్ శర్మ ఈ ఏడాది అన్ని ఫార్మాట్లలో కలిపి 28 మ్యాచ్‌లు ఆడి మొత్తం 1154 పరుగులు చేశాడు. అతని బ్యాట్ నుంచి కేవలం రెండు సెంచరీలు మాత్రమే వచ్చాయి. అతను ఖచ్చితంగా ఈ సంవత్సరం భారతదేశాన్ని టీ20 ప్రపంచ ఛాంపియన్‌గా నిలబెట్టాడు. అయితే, రోహిత్ తన బ్యాటింగ్‌లో మాత్రం కష్టపడుతున్నాడు. బంగ్లాదేశ్ ఆటగాడు నజ్ముల్ హొస్సేన్ శాంటో 2024లో అన్ని ఫార్మాట్లలో 25 సగటుతో 961 పరుగులు చేశాడు. కాగా, అతను 34 మ్యాచ్‌లు ఆడాడు. టెస్టులో ఎనిమిది మ్యాచ్‌ల్లో కేవలం 317 పరుగులు మాత్రమే చేశాడు. అతని సగటు 21 మాత్రమే. అంతే కాకుండా తన కెప్టెన్సీలో కూడా అద్భుతాలు చేయలేకపోయాడు. మిస్టరీ స్పిన్నర్‌గా పేరొందిన పాకిస్థాన్ ఆటగాడు అబ్రార్ అహ్మద్ అన్ని ఫార్మాట్లలో కలిపి 20 వికెట్లు మాత్రమే తీశాడు. కాగా, అతను 13 మ్యాచ్‌లు ఆడాడు. టీ20లో అతని ఆటతీరు బాగానే ఉంది. కానీ, టెస్టుల్లో అతను రాణించలేకపోయాడు. ఆ తర్వాత అతను టెస్టు జట్టు నుంచి కూడా నిష్క్రమించే మార్గం వెతకాల్సి వచ్చింది. ఈ జాబితాలో దక్షిణాఫ్రికా స్టార్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ క్వింటన్ డి కాక్, యువ ఫాస్ట్ బౌలర్ గెరాల్డ్ కోయెట్జీ కూడా ఉన్నారు. 2024లో టి-20 ఇంటర్నేషనల్‌లో డి కాక్ ప్రదర్శన చాలా పేలవంగా ఉంది. 12 మ్యాచ్‌ల్లో 307 పరుగులు మాత్రమే చేశాడు. అతని సగటు 25.58. దక్షిణాఫ్రికా యువ బౌలర్ గెరాల్డ్ కోయెట్జీ తన ప్రదర్శనలో నిలకడను ప్రదర్శించడంలో విఫలమయ్యాడు. 2024లో అన్ని ఫార్మాట్లలో 7 మ్యాచ్‌ల్లో 10 వికెట్లు మాత్రమే తీశాడు.









# అదానీ విల్మర్‌కు గుడ్‌బై

## పూర్తి వాటాను అమ్మేస్తున్న గౌతమ్ అదానీ

## డీల్ విలువ దాదాపు రూ.17,100 కోట్లు

## విల్మర్ చేతికి మరో 43.94 శాతం వాటా

## ఇక ఎఫ్ఎంసీజీ రంగానికి అదానీ గ్రూప్ దూరం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

భారతీయ బహుళ వ్యాపార, పారిశ్రామిక రంగ దిగ్గజం గౌతమ్ అదానీ గ్రూప్.. ఎఫ్ఎంసీజీ జాయింట్ వెంచర్ అదానీ విల్మర్ నుంచి తప్పుకుంటున్నది. అందులో ఉన్న మొత్తం వాటాను దాదాపు రూ.17,100 కోట్ల (2 బిలియన్ డాలర్లు)కు అమ్మేస్తున్నట్టు సోమవారం గ్రూప్ ప్రకటించింది. దీంతో ఎఫ్ఎంసీజీ రంగానికే అదానీ గుడ్‌బై చెప్పేస్తుండటం గమనార్హం. నిజానికి ప్రతీ రంగంలోనూ ఆయా కంపెనీలను హస్తగతం చేసుకుంటూ తన ఉనికిని విస్తరిస్తూపోతున్న అదానీ గ్రూప్.. ఇలా రెండున్నర దశాబ్దాల చరిత్ర ఉన్న సంస్థను వదులుకుంటూ ఏకంగా ఓ రంగం నుంచే వైదొలుగుతుండటం మిక్కిలి ప్రాధాన్యతను సంతరించుకుంటున్నదిప్పుడు.

### 1999లో..

సుమారు 25 ఏండ్ల క్రితం 1999 జనవరిలో సింగపూర్‌కు చెందిన కమోడిటీ ట్రేడర్ విల్మర్‌తో కలిసి అదానీ గ్రూప్ ఈ అదానీ విల్మర్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేసింది. ఇందులో ప్రస్తుతం అదానీ ఎంటర్‌ప్రైజెస్‌కు 43.94 శాతం వాటా ఉండగా, దీనంతటినీ తమ భాగస్వామి విల్మర్ ఇంటర్నేషనల్‌కే అదానీ గ్రూప్ విక్రయిస్తున్నది. 31.06 శాతం వాటాను రూ.12,314 కోట్లకు అమ్ముతున్న అదానీ.. కనీస పబ్లిక్ షేర్‌హోల్డింగ్ అవసరాలకు అనుగుణంగా మరో 12.88 శాతం వాటాను ఓపెన్ మార్కెట్‌లో దాదాపు రూ.4,786 కోట్లకు విక్రయిస్తున్నది. కాగా, గౌతమ్ అదానీ, ఆయన సంస్థపై అమెరికాలో లంచం నేరారోపణలు వచ్చిన దగ్గర్నుంచి అదానీ గ్రూప్‌లో జరుగుతున్న బిగ్ డీల్ ఇదే. వచ్చే ఏడాది మార్చి 31కల్లా ఈ లావాదేవీ పూర్తికావచ్చన్న అంచనాలున్నాయి.

### ఏఈఎల్‌కు దన్ను

అదానీ విల్మర్‌లో వాటాలను అమ్మేస్తున్న అదానీ గ్రూప్.. ఇలా వస్తున్న నిధులను కీలక మౌలిక వ్యాపారాల్లో పెట్టుబడిగా పెట్టబోతున్నది. దీంతో అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ (ఏఈఎల్)కు మరింత దన్ను లభించనున్నది. ఎనర్జీ, యుటిలిటీ, రవాణా, లాజిస్టిక్స్ తదితర విభాగాల్లో అదానీ పట్టును పెంచుకోవడానికి ఈ సొమ్మును వాడుకోబోతున్నట్టు కంపెనీ తాజా ప్రకటన ద్వారా తెలియవస్తున్నది. ఫలితంగా ఏఈఎల్ సామర్థ్యం మరింతగా పెరుగుతుందని ఇండస్ట్రీ వర్గాల అంచనా. ముఖ్యంగా విమానాశ్రయాలు, అదానీ డిజిటల్ వంటి వాటిపై ఇంకా శ్రద్ధ పెట్టవచ్చని కూడా అదానీ గ్రూప్ భావిస్తున్నట్టు ట్రేడ్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## డిజిటల్ లావాదేవీలు జోరు.. దేశంలో పెరిగిన సైబర్ మోసాలు: ఆర్బీఐ

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

దేశంలో సైబర్ మోసాలు పెరిగాయి. డిజిటల్ లావాదేవీలు జోరుగా సాగుతున్న నేపథ్యంలో అమాయకులే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తాజా నివేదికే ఇందుకు నిదర్శనం. డిసెంబర్ నెలకుగాను ఆర్థిక సుస్థిరత నివేదిక (ఎఫ్ఎస్ఆర్) పేరిట సోమవారం ఆర్బీఐ రిపోర్టు విడుదల చేసింది. ఇందులో ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) ప్రథమార్ధం (ఏప్రిల్-సెప్టెంబర్) 18,461 సైబర్ మోసాలు జరిగాయని, వీటి విలువ రూ.21,367 కోట్లని తెలియజేసింది. గత ఆర్థిక సంవత్సరం (2023-24) ఇదే వ్యవధిలో 14,480 కేసులు నమోదయ్యాయని, వాటి విలువ కేవలం 2,623 కోట్లేనన్నది. ఈ క్రమంలోనే సైబర్ మోసాల గురించి అందరిలోనూ అవగాహన పెరగాల్సిన అవసరం ఉన్నదని నొక్కి చెప్పింది. అంతేగాక మనీ లాండరింగ్‌కు దారితీసే మ్యూల్ అకౌంట్స్‌ను గుర్తించడం కూడా చాలా ముఖ్యమని పేర్కొన్నది. కాగా, సైబర్ మోసాల బారినపడ్డ బాధితులు ఆర్థికంగా నష్టపోతున్నారని, మానసికంగా కూడా తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారని ఆర్బీఐ ఈ సందర్భంగా ఒకింత ఆందోళన వ్యక్తం చేసింది.



# ఘనంగా మహేశ్వర మహాధ్యాన పిరమిడ్ ముగింపు వేడుకలు

**– పాల్గొన్న మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్**



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి :**

మహేశ్వర మహాధ్యాన పిరమిడ్ ముగింపు ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. 11 రోజులపాటు జరిగిన ఈ ఉత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి దంపతులను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఆసియాలోనే రెండు అతిపెద్ద పిరమిడ్ అయిన మహేశ్వర మహాధ్యాన పిరమిడ్ కడ్తాల్ కు వన్నెతెచ్చే విధంగా ఉందని ఆయన అన్నారు. ప్రపంచ ధ్యానులంతా కడ్తాల్ మండల కేంద్రానికి చేరుకొని 11 రోజులపాటు ధ్యానం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని తెలిపారు. 11 రోజులపాటు వచ్చినటువంటి ధ్యానంలోకి ఎలాంటి లోటుపాటి లేకుండా చూసుకొని విజయవంతంగా ముగించినందుకు ట్రస్ట్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డికి అభినందన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు హరిచంద్ నాయక్ శంకర్ డైరెక్టర్ సేవ్య నాయక్ నాయకులు జగన్ అంజి ప్రేమ్ రాజు భీమన్ శ్రీను గణేష్ శంకర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న యువకుని అరెస్ట్

**చేర్యాల డిసెంబర్ 31 అక్షిత ప్రతినిధి:**



చేర్యాల పట్టణంలోని యాదవ నగర్ సమీపంలో గంజాయిని విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు చేర్యాల ఎస్ఐ నీరేష్ మరియు సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారులు కలిసి గంజాయి విక్రయిస్తున్న ఒక యువకుడుని పట్టుకొని.అతని వద్ద నుండి 490 గ్రాముల గంజాయి, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు చేర్యాల సిఐ ఎల్. శ్రీను తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పోలీస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎస్ఐ నీరేష్ తో కలిసి సిఐ మాట్లాడుతూ పట్టణానికి చెందిన శ్రీధర్ అనే యువకుడ్ని విచారించగా హైదరాబాద్ నుండి ఓ మిత్రుని సహాయంతో గంజాయిని తెచ్చి చేర్యాల ప్రాంతంలో విక్రయిస్తున్నట్లు తెలిపాడని, అతన్ని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ వారంలో చేర్యాల ప్రాంతంలో వరుసగా గంజాయి అమ్ముతూ మూడు రోజుల క్రితం నలుగురు యువకులు, ఈరోజు ఒక యువకుడు పట్టుబడ్డారని, పట్టుబడ్డ యువకులంతా చిన్న వయసు వారేనని తెలిపారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనించాలని, చేర్యాలను గంజాయి రైతా ప్రాంతంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సిఐ శ్రీను కోరారు. అనంతరం ఎస్ఐ నీరేష్ ను మరియు పోలీస్ సిబ్బందిని సిఐ అభినందించారు.

# నూతన సంవత్సరం శుభాకాంక్షలు




**మంగపేట, అక్షిత న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండల ప్రజలకు నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ మండల ప్రజలందరూ ఆయురా ఆరోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా మరెన్నో పండుగలు జరుపుకోవాలని 2024 గుడ్ బాయ్ చెప్పు నూతన సంవత్సరం 2025 జనవరి స్వాగతం పలుకుతూ మండల ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు ఎట్టి సారయ్య శుభాకాంక్షలు తెలియజేశారు.

# యాదయ్య కుటుంబానికి చేయూత ఫౌండేషన్ వారి సహాయం

**చేర్యాల డిసెంబర్ 31 అక్షిత ప్రతినిధి:**



చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన సత్తని యాదయ్య గత కొన్ని రోజుల క్రితం కరెంట్ షాక్ తో బిల్డింగ్ పై కింద పడడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న ఆర్థిక చేయూత ఫౌండేషన్ సభ్యులు, మంగళవారం దుబ్బసి రమేష్ తన ఫౌండేషన్ తరపున 8000/– రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఇంటికి పెద్ద దిక్కు నిస్సహాయ స్థితిలో ఉండటం కుటుంబానికి కోలుకోలేని పరిస్థితిని తెలిపారు. ఇలాంటి కుటుంబానికి ఎవరైనా దాతల సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శనీగరం లక్ష్మణ్, జంగిటి భిక్షపతి, రాజు, బంగారిగల్ల కిరణ్, గోనేపల్లి మహేష్, పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప కన్నెస్వామి మహాపడి పూజ కార్యక్రమం



ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి: ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో శ్రీ గంగాదేవి పెద్దమ్మ తల్లి సన్నిధాన కన్నెస్వామి పోల్కంపల్లి గ్రామవాసి కంబాలపల్లి జగన్ కుమార్ మహా పడిపూజ కార్యక్రమం శ్రీ గోపాల్ కృష్ణ గురుస్వామి వారి అమృతహస్తలతో అంగరంగా వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా గోపాలకృష్ణ గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి వారి దీక్ష ఎంతో కఠినమైనది వారు ఎంతో నిష్ఠ నియమాలతో మండల కాలం పాటు దీక్ష చేసి వారి శబరిమల యాత్ర సుఖ:ప్రదం కావాలన్నారు. అలాగే ప్రతి ఇంట అయ్యప్ప మాల ధారణ చేసుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అయ్యప్ప మాల ధరించిన ప్రతి ఒక్కరు సమానం అనే భావనతో అయ్యప్ప స్వామి ని ధ్యాణించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాపూర్, పోల్కంపల్లి, తాళ్లపల్లి గూడ, తిప్పాయిగూడ గురుస్వాములు వారి బృందలు, వివిధ గ్రామాల చేశారు.

# ప్రజా పాలనలో పేదలకే ప్రాధాన్యత

## టిపిసిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**



హుజూర్ నగర్ పట్టణం 19 వార్డులో ఇందిరమ్మ ఇంటింటి సర్వే కార్యక్రమం లో మున్సిపల్ అధికారి ఎన్రోల్మెంట్ నాగేశ్వరావుతో పాటుగా టిపిసిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో,ప్రజా పాలనలో పేదలకి ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో అర్హులందరికీ స్థలం ఉండి ఇల్లు కట్టుకునే వారికి 5 లక్షల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు.ఇప్పటికే 19 వార్డులో 90 శాతం సర్వే పూర్తయిందని సర్వే కు సహకరించిన వార్డు ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరుమామిళ్ల నాగేశ్వరావు,యలమంద,ఎస్.కె మోహిన్,స్వాతి,ఉమా, లింగమ్మ, ఎస్.కె రసూల్, తదితరులు పాల్గొన్నారు.

# 59 జీవో నకిలీ పట్టాలు చూపిస్తూ ప్రభుత్వ స్థలానికి ఎసరు..




## ప్రజా అవసరాలకు వినియోగించిన ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు..

## జగద్గిరిగుట్ట లో కబ్జాదారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## బిజెపి నాయకులు ఆకుల



## సతీష్..బృందం తాసిల్దార్ కు ఫిర్యాదు పత్రం అందజేత..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

గాజులరామారం డీసీ%డ% కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో కి నాయకులు అకుల సతీష్ మరియు వారి బృందం సర్వేనెంబర్ 348/1 కె ఎం నగర్ తప్పుడు పట్టాను చూపిస్తూ, రాజు గృహకల్ప జగద్గిరిగుట్ట బ్లాక్ నెంబర్ 32 పక్కన ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాల అనుమతితో చేయడంపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఇందులో జగత్గిరిగుట్ట ఆర్జీకే 32 బ్లాక్ పక్కన దొంగ పత్రాలతో మరియు అనధికార అనుమతులతో నిర్మాణాలు చేపడుతున్న బి ఆర్ఎస్ ఎమ్మెల్యే అనుచరుడు మారయ్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది, ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి ఇన్స్టంట్ అనుమతులు తీసుకుంది ఒకచోట కె ఎం ఎన్ ఏ జె ఏ ఆర్ మరియు నిర్మించేది మరొక చోట ఆర్ జి కె బ్లాక్ 32మధ్య దూరం అర్థ కిలోమీటర్ కాబట్టి తక్షణమే ప్లానింగ్ అనుమతులను రద్దు చేయాలి,ప్రభుత్వం మరియు స్థానిక అధికారులను మోసం చేస్తూ పొందిన అనుమతులను తక్షణమే రద్దు చేయాలి జీవో 59 కింద మంజూరైన పట్టా నకిలీదని మరియు పట్టా ఒక ప్రదేశంలో వచ్చినట్టు చూపిస్తూ ప్రభుత్వ భూమి అయినా ఆర్ జీకే, జగద్గిరిగుట్ట షాపింగ్ కాంప్లెక్స్ కోసం ఉంచిన స్థలంలో ఆక్రమణ, అక్రమ నిర్మాణాల ప్రయత్నాలపై క్రిమినల్ కేసు నమోదు చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని%డ% స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అనుచరుడు మారయ్య పై చర్యలు తీసుకోవాలి. కబ్జా చేసిన స్థలాన్ని ప్రభుత్వ భూమిగా గుర్తించి, ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలి అని అధికారులను కోరడం జరిగింది.అకుల సతీష్ మరియు బృందం గాజులరామారంలో కబ్జాదారుల అక్రమాలు అడ్డుకునే విధంగా నిరంతరం కృషి చేస్తుండటానికి ప్రజల సహకారానికి కృతజ్ఞతలు మరియు టీఆర్ఎస్ నాయకుల కబ్జాలపై ప్రజలు నిలదీయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లా జయశంకర్ గౌడ్ ఏ%శీ%బరి ఆంజనేయులు, చందు, ఈశ్వర్ రెడ్డి మరియు పాండు తదితరులు పాల్గొన్నారు...










# కిట కిట లాడిన స్వీట్ షాప్స్

## డైమండ్ లో భారీ అమ్మకాలు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నూతన సంవత్సర వేడుకలలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని స్వీట్స్, బేకరీ షాపులు కిటకిటలాడాయి. జనం న్యూ ఇయర్ కేకులు, స్వీట్స్ కొనేందుకు స్వీట్స్ బేకరి షాపుల్లో భారీగా వచ్చారు. కస్టమర్లను ఆకర్షించేందుకు విద్యుద్దీపాలతో అలంకరించారు. దుకాణాల ముందు కౌంటర్లు ఏర్పాటు చేశారు. బేకరి షాపులు పోటీపడి కేకుల ధరలు తగ్గించారు. ఒక షాపులో కిలో కేక్ రూ.400లకు , అరకిలో రూ.200లకు విక్రయిస్తుండగా, మరో షాపులో కిలో కేక్ రూ.300లకు, అరకిలో రూ.150 లకు విక్రయించారు. అయితే ఎక్కువ జనం కూల్ కేక్ కొనుగోలు పట్ల ఆసక్తి కనబరిచారు. మామూలు కేక్ ధర కంటే కూల్ కేక్ ధర రెండింతలు ఎక్కువగా ఉన్న ఎగ బడి కొన్నారు. డైమండ్ స్వీట్స్ లో భారీ అమ్మకాలు జరిగాయి. ప్రతి ఏడాది మాదిరిగానే న్యూ ఇయర్ కేక్ ల అమ్మకాలు భారీగా జరిగినట్లు డైమండ్ స్వీట్స్ యజమాని మాశెట్టి ( డైమండ్) శ్రీనివాస్ తెలిపారు.మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలకు న్యూ ఇయర్ గ్రీటింగ్స్ తెలిపారు.

# మండల ప్రజలకు శుభాకాంక్షలు మహిళా మండల అధ్యక్షులు చల్ల లత

చేర్యాల(దులిమిట్ట) డిసెంబర్ 31 అక్షిత ప్రతినిధి:



దులిమిట్ట గ్రామం మరియు మండల ప్రజలకు2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చల్లా లతా రాజిరెడ్డి. నూతన సంవత్సరం సందర్భంగా ఆమె ప్రకటన ద్వారా తెలియజేస్తూ ఈ నూతన 2025 సంవత్సరంలో మండలంలోని రాజకీయ నాయకుల కైనా, మండలం మరియు గ్రామంలోని ప్రజలందరికీ అంతా మంచే జరగాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నానని ఆమె అన్నారు. మరొకసారి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన చల్ల లతా రాజిరెడ్డి.

# జూనియర్ కాలేజీలో కత్తితో వ్యక్తి దాడి

**పెద్దపల్లి,డి అక్షిత ప్రతినిధి:**

పెద్దపల్లి జిల్లాలో ఘోరం జరిగింది. గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఓ గుర్తు తెలియని వ్యక్తి కత్తులు, తల్వార్లతో రెచ్చిపోయాడు. కంప్యూటర్ ల్యాబ్లో పని చేస్తున్న ఉద్యోగిపై కత్తి, తల్వార్తో విచక్షణారహితంగా దాడి చేశాడు. విద్యార్థులు చూస్తుండగానే ఈ ఘటన జరిగింది. భయంతో విద్యార్థులు పరుగులు పెట్టారు. రక్తపు మడుగులో పడి ఉన్న ఉద్యోగిని చికిత్స నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బాధితుడిని శ్రీనివాస్గా గుర్తించారు. శ్రీనివాస్పై దాడికి పాల్పడ్డ వ్యక్తి ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ దాడికి గల కారణాలు తెలియాల్సి ఉంది. శ్రీనివాస్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# ఆ ట్రెండ్‌ను అంగీకరించాల్సిందే!

సీనియర్ హీరోలు తమ చిత్రాల్లో యువ నాయికలతో జోడీ కట్టడం, తెరపై వారితో రొమాన్స్ పండించడం భారతీయ చిత్రసీమలో సాధారణమే. అయితే ఈ ధోరణి పట్ల అసంతృప్తి వ్యక్తం చేసేవాళ్లు చాలా మంది కనిపిస్తారు. అరవై, డబ్బు ఏళ్లు దాటిన హీరోలు కూడా అప్పుడే ఇండస్ట్రీలోకి వచ్చిన యువ కథానాయికలతో ఆడిపాడటం ఏంటనే విమర్శలు కూడా వస్తుంటాయి. తాజాగా వీటిపై మలయాళ అగ్ర హీరో మోహన్‌లాల్ స్పందించారు. చక్కటి ఆరోగ్యం, తెరపై ఫిట్‌గా కనిపిస్తామనే ఆత్మవిశ్వాసం ఉంటే కథానాయకులకు వయసు ఏమాత్రం సమస్య కాబోదని చెప్పారు. స్టార్‌డమ్ సంపాదించుకున్న హీరోలు ఇండస్ట్రీలో చాలా కాలం రాణిస్తారు కాబట్టి ఈ విషయం గురించి ఆలోచించొద్దన్నారు. ఆయన మాట్లాడుతూ 'ఈ ట్రెండ్ ఇండస్ట్రీలో ఎన్నో ఏళ్ల నుంచి ఉంది. ఆరోగ్యం సహకరిస్తే వందేళ్ల వరకైనా నటించొచ్చు. నటీనటులకు పాత్రల ఎంపిక చాలా ప్రధానం. క్యారెక్టర్‌లో కంఫర్టబుల్‌గా ఫీల్ అవడం ముఖ్యమైన అంశం. వీటి ఆధారంగానే తమ పక్కన నటించే వారి గురించి నిర్ణయం తీసుకోవాలి. ప్రేక్షకుల ఆదరణ ఉంటే ఇలాంటి విషయాల గురించి పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు' అని చెప్పారు. ఇటీవలే ఆయన పాన్ ఇండియా ఫాంటసీ చిత్రం 'బరోజ్' ప్రేక్షకుల ముందుకొచ్చింది.



# అందాల గేట్లు తెరిచేసి రాశీ ఖన్నా రచ్చ.

# బాపు భావోద్వేగ ప్రయాణం

నిజ జీవిత సంఘటనల స్ఫూర్తితో ఓ వ్యవసాయ కుటుంబ భావోద్వేగ ప్రయాణమే ప్రధాన ఇతివృత్తంగా రూపొందుతోన్న చిత్రం 'బాపు'. నటుడు బ్రహ్మాజీ లీడ్‌రోల్ పోషిస్తున్నారు. దయా దర్శకత్వంలో రాజు, సిహెచ్ భానుప్రసాద్‌రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆమని, బలగం సుధాకర్‌రెడ్డి, అవసరాల శ్రీనివాస్, ధన్య బాలకృష్ణ, కీలక పాత్రధారులు.

ఈ చిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని సోమవారం నటుడు రానా దగ్గుబాటి ఆవిష్కరించారు. హాయిగా డైనింగ్ ఛైర్‌లో కూర్చుని, తనకోసం వడ్డించిన వంటకాలవైపు చూస్తున్న తండ్రిని.. ఆయన చుట్టూ గుమిగూడిన కుటుంబాన్ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. చుట్టూ ఉన్న కుటుంబసభ్యుల ఎక్స్‌ప్రెషన్స్ డిఫరెంట్‌గా ఉన్నాయి. ఇది డార్క్ కామెడీ, హ్యూమర్‌తో కూడిన ఎమోషనల్ జర్నీ అనీ, మనసులను హత్తుకునేలా ఈ సినిమా ఉంటుందని, త్వరలోనే విడుదల చేస్తామని మేకర్స్ చెబుతున్నారు. మణి ఏగుర్ల, రవి చర్ల, గంగవ్వ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: వాసు పెండెం, సంగీతం: ఆర్.ఆర్.ధ్రువన్, నిర్మాణం: కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, అభిరా ప్రొడక్షన్స్.



# 2025 లక్కీ ఇయర్



వచ్చే ఏడాది ఆడియన్స్‌కి డబుల్ ట్రీట్ ఇవ్వనున్నది అందాలభామ నిధి అగర్వాల్. ఒకే ఏడాది ఇద్దరు సూపర్‌స్టార్లతో రెండు పానిండియా సినిమాల్లో ఆమె మెరవనున్నది. అందులో ఓ సినిమా పవన్‌కల్యాణ్ 'హరిహర వీరమల్లు' కాగా, రెండో సినిమా ప్రభాస్ 'రాజా సాబ్'. ఈ సందర్భంగా ఆమె ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. 'పవన్ సార్‌తో 'హరిహర వీరమల్లు'లో నటించడం చాలా ఆనందంగా ఉంది. అసలు ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవడం గర్వకారణం కూడా. ఇక 'రాజా సాబ్'లో ప్రభాస్ సార్‌తో కలిసి నటించడం మరిపోలేని అనుభూతి. సినిమాకోసం టీమ్ మొత్తం డెడికేటెడ్‌గా పనిచేస్తున్నారు. ఈ రెండు పాన్‌ఇండియా సినిమాలూ 2025లోనే విడుదల కానున్నాయి. అందుకే 2025 నా లక్కీ ఇయర్. వీటితో పాటు వచ్చే ఏడాది తెలుగు, తమిళంలో మరికొన్ని సర్‌ప్రైజింగ్ మూవీస్‌లో నటిస్తున్నాను. వాటి గురించి త్వరలో తెలియజేస్తా.' అన్నారు నిధి అగర్వాల్.

# 'గేమ్ ఛేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు చీఫ్ గెస్ట్‌గా ఏపీ డిప్యూటీ సీఎం.!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్, దిగ్గజ దర్శకుడు శంకర్( కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. రామ్ చరణ్ శంకర్ దిల్ రాజు కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. ప్రీ రిలీజ్ వేడుకను ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించబోతున్న విషయం తెలిసిందే. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను టీం ఇన్‌వైట్ చేయనున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే ఇదే విషయంపై నిర్మాత దిల్ రాజు నేడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో మంగళగిరి జనసేన కార్యాలయంలో భేటీ అయ్యాడు. దిల్ రాజు గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి చీఫ్ గెస్ట్‌గా పవన్ రావాలని దిల్ రాజు కోరడంతో జనసేనాని ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. ఇక ఈ ప్రీ రిలీజ్ వేడుకను జనవరి 04న రాజమండ్రిలో నిర్వహించబోతున్నట్లు సమాచారం.





# చెంచుల యువరాణిగా ప్రీతి ముకుందన్.. 'కన్నప్ప' నుంచి ఫస్ట్ లుక్ రిలీజ్

ఒకవైపు ఫ్యామిలీ గొడవలతో సతమవుతున్న మంచు ఫ్యామిలీ.. మరోవైపు తమ కలల ప్రాజెక్ట్ కన్నప్పను పూర్తి చేసే పనిలో పడింది. మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప . దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు.

# సిఎంతో చర్చల్లో రహస్యమేమీ లేదు

### అంతా బహిరంగంగానే సినీ ప్రముఖుల భేటీ

### కెటిఆర్ వ్యాఖ్యలపై దిల్‌రాజ్ ఆవేదన

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తో జరిగిన తెలుగు చిత్ర పరిశ్రమ సమావేశంపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు బాధాకరమని ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు అన్నారు. సిఎం రేవంత్‌తో జరిగిన సమావేశం అందరికి తెలిసిందేనని అన్నారు. ఇందులో రహస్యం ఏదీ లేదని అంటూ..ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. 'సీఎంతో జరిగిన సమావేశం ఒకరిద్దరితో చాటుమాటున జరిగిన వ్యవహారం కాదు.. అందరికీ తెలిసే జరిగింది. తెలుగు చిత్రపరిశ్రమ బాగోగుల గురించి అత్యంత స్నేహపూర్వకంగా, ఎలాంటి దాపరికాలు లేకుండా జరిగిన ఈ సమావేశం పట్ల చిత్రపరిశ్రమ చాలా సంతృప్తిగా ఉంది. తెలంగాణ అభివృద్ధి పయనంలో చిత్రపరిశ్రమ భాగస్వామ్యాన్ని గుర్తించి.. రాష్ట్రాభివృద్ధికి, సామాజిక సంక్షేమానికి, మా బాధ్యతగా తగిన సహకారం అందజేయాలని సీఎం కోరారు. హైదరాబాద్‌ను గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా తీర్చిదిద్దాలనే సీఎం బలమైన సంకల్పాన్ని చిత్రపరిశ్రమ ప్రతినిధులుగా మేమందరం స్వాగతించాం. అనవసర వివాదాల్లోకి చిత్ర పరిశ్రమను లాగి, పరిశ్రమకు లేనిపోని రాజకీయాలను ఆపాదించొద్దని మా మనవి. రాజకీయ దాడి, ప్రతిదాడులకు దయచేసి పరిశ్రమను వాడుకోవద్దని అందరినీ కోరుతున్నాం. లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తోన్న చిత్ర పరిశ్రమకు అన్ని ప్రభుత్వాల సహకారం, ప్రజలందరి ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని ఆశిస్తున్నాం' అని దిల్ రాజు పేర్కొన్నారు. సోమవారం భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మాట్లాడుతూ... సినీ నటుడు అల్లు అర్జున్ వ్యవహారంపై మరోసారి స్పందించారు. కేవలం ప్రచారం కోసం, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే సినిమా వాళ్ల గురించి సీఎం రేవంత్ రెడ్డి అలా మాట్లాడారని పేర్కొన్నారు. అటెన్షన్, డైవర్షన్ కోసమే సీఎం పాకులాడుతున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి.. సినిమా వాళ్లతో సెటిల్ చేసుకొని ఇప్పుడు ఏం మాట్లాడట్లేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలపై దిల్ రాజు స్పందించారు.

# కేరళ నర్సుకు దక్కని ఊరట

### వ్యక్తిని హత్య చేసిన కేసులో ఉరిశిక్ష

### క్షమాభిక్షను తిరస్కరించిన ఆ దేశ అధ్యక్షుడు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

యెమెన్ దేశంలో అక్కడి వ్యక్తిని హత్య చేసిన కేసులో దోషిగా తేలి ఉరిశిక్ష పడిన భారతీయ నర్సు నిమిషా ప్రియకు ఆ దేశ అధ్యక్షుడి కరుణ దక్కలేదు. ఆమె పెట్టుకున్న క్షమాభిక్ష పిటిషన్‌ను యెమెన్ అధ్యక్షుడు రషద్ అల్-అలిమి తిరస్కరించారు. దాంతో ఆమెకు మరణశిక్షకు అధ్యక్షుడి ఆమోదం లభించినట్లయ్యింది. అయితే నర్సు మరణిశిక్షకు ఆమోదం తెలిపిన అధ్యక్షుడు.. ఆ శిక్ష అమలుకు మాత్రం నెల రోజుల గడవు ఇచ్చారు. నిమిషా ప్రియ 2017లో తలాల్ అబ్దో మహదీ అనే యెమెన్ పౌరుడి నుంచి తన పాస్‌పోర్ట్‌ను తీసుకునే క్రమంలో అతడికి మత్తుమందు ఇంజెక్ట్ చేసి హతమార్చినట్లు కేసు నమోదైంది. అనంతరం పోలీసుల విచారణలో ఆమె హత్యకు పాల్పడినట్లు నిర్ధారణ అయ్యింది. దాంతో ట్రయల్ కోర్టు 2018లో నిమిషాకు ఉరిశిక్ష విధించింది. దానిపై నర్సు నిమిషా సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. కానీ, సుప్రీంకోర్టు కింది కోర్టు తీర్పునే సమర్థించింది. దాంతో నిమిషా ప్రియ యెమెన్ అధ్యక్షుడిని క్షమాభిక్ష కోరింది. తాజాగా యెమెన్ అధ్యక్షుడు ఆమె క్షమాభిక్ష పిటిషన్‌ను తిరస్కరించారు. అయితే ఉరిశిక్ష అమలుకు నెల రోజుల సమయం ఇచ్చారు. ఈ పరిణామాలపై కేంద్ర విదేశాంగ శాఖ స్పందించింది. యెమెన్‌లో నిమిషా ప్రియా మరణశిక్ష అంశం తమ దృష్టికి వచ్చిందని తెలిపింది. శిక్ష నుంచి ప్రియను బయటపడేయటానికి ఆమె కుటుంబం చేస్తున్న ప్రయత్నాలు, పడుతున్న ఆవేదనను తాము అర్థం చేసుకున్నామని పేర్కొంది. ఈ విషయంలో భారత ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు. నిమిషా ప్రియను ఉరిశిక్ష నుంచి తప్పించడానికి ఆమె కుటుంబసభ్యులు ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో యెమెన్ అధ్యక్షుడు ఆమె క్షమాభిక్షను తిరస్కరించడం దిగ్భ్రాంతికి గురిచేసిందని జైశ్వాల్ పేర్కొన్నారు. కేరళలోని పాలక్కడ్ జిల్లాకు చెందిన నిమిషా ప్రియ ఉపాధి కోసం 2014లో భర్త, కూతురితో కలిసి యెమెన్‌కు వెళ్లారు. ఆర్థిక కారణాలవల్ల భర్త థామస్, కూతురు కొద్ది రోజుల్లోనే స్వదేశానికి వచ్చారు. ప్రియ మాత్రం అక్కడి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తూ.. ఏడాది తర్వాత సొంతంగా క్లినిక్ ఏర్పాటు చేసుకోవాలని భావించింది. అందుకోసం తన భర్త స్నేహితుడైన తలాల్ అబ్దో మహదీ సహాయం కోరింది. అక్కడ విదేశీయులు ఏదైనా సొంత వ్యాపారం లేదా సంస్థ ఏర్పాటు చేయడానికి అవసరమయ్యే లైసెన్స్ పొందాలంటే యెమెన్ జాతీయులు హామీ ఇవ్వాల్సి ఉంటుంది. అందుకే ఆమె తలాల్ సాయం కోరింది. ఈ క్రమంలో నిమిషా ప్రియ పాస్‌పోర్టును తన దగ్గర పెట్టుకున్న తలాల్ అబ్దో.. ఆ తర్వాత దాన్ని తిరిగి ఇచ్చేందుకు ని రాకరించాడు. దాంతో నిమిషా తన పాస్‌పోర్టును తిరిగి తీసుకోవడం కోసం అతడికి మత్తుమందు ఇచ్చి హత్యచేసింది.

# మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

మాజీ ప్రధానమంత్రి, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మృతి పట్ల బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు మన్మోహన్ సింగ్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఢాకాలోని భారత హైకమిషన్‌ను సందర్శించిన యూనస్.. అక్కడ మన్మోహన్ సింగ్ చిత్రపటం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. అనంతరం అక్కడి సంతాప పుస్తకంలో సంతాప సందేశాన్ని కూడా రాశారు. మన్మోహన్ సింగ్ మరణించిన విషయం తెలిసిందే. ఈనెల 26న ఢిల్లీలోని ఎయిమ్స్‌లో తుదిశ్వాస విడిచారు. ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో శనివారం ఆయన అంత్యక్రియలు జరిగాయి. కేంద్రం అధికార లాంఛనాలతో ఆయనకు తుది వీడ్కోలు పలికింది. మన్మోహన్ పెద్ద కూతురు ఉపిందర్ సింగ్ తన తండ్రికి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఆయన అస్తికలను కుటుంబ సభ్యులు యమునా నదిలో కలిపారు. మజ్ను కా తిలా గురుద్వారా సమీపంలోని అష్ట్ ఘాట్ వద్ద సిక్కు సంప్రదాయాలను అనుసరించి ఆదివారం ఆయన అస్తికలను నదిలో నిమజ్జనం చేశారు.

# హైవే రోడ్డుపై కూలిన ఐరన్ బోర్డు

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

మహారాష్ట్రలోని ముంబై-నాగ్‌పూర్ సమృద్ధి మహామార్గ్‌పై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. సోమవారం రాత్రి 10 గంటల సమయంలో మాలేగావ్, వనోజా టోల్ ప్లాజా మధ్య హైవేపై ఓ ఐరన్ బోర్డు విరిగిపడింది. దీంతో సుమారు 50కిపైగా ట్రక్కులు, కార్లు పంచర్ కావడంతో ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది.

# రాజకీయం కాదు, మీ సమస్యలు ముఖ్యం

### - మెదక్ లో సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసనకు హాజరు

### - వారందరికీ అండగా రాజకీయ పోరాటం చేస్తానని హామీ

### - ఉద్యోగుల నిరసన న్యాయం, ప్రభుత్వానికి పరిష్కరించడమే న్యాయం




**సిద్ధిపేట, అక్షిత ప్రతినిధి :**

అత్యంత పేదరికం నుంచి వచ్చిన తనకు ప్రభుత్వ రంగంలోని చిన్న ఉద్యోగులు ఎదుర్కొనే ఇబ్బందులు తనకు బాగా తెలుసని, రాజకీయం కోసం కాకుండా హృదయపూర్వకంగా సమగ్ర శిక్షా ఉద్యోగులకు మద్దతు ఇస్తున్నట్లు డీఎస్పీ మధనం గంగాధర్ అన్నారు. మంగళవారం మెదక్ జిల్లాలో తమను రెగ్యూలరైజ్ చేయాలని నిరవధిక నిరసన చేస్తున్న పాఠశాల విద్యాశాక సమగ్ర శిక్షా ఉద్యోగులను డీఎస్పీ గంగాధర్ కలిశారు. ఈ సందర్భంగా వారికి తన పూర్తి మద్దతు ఉంటుందని, సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు వారితోనే కలిసి నడుస్తానని హామీ ఇచ్చారు."మీ వెనకాలైనా ఉంటా, ముందైనా ఉంటా.. అది మీ నిర్ణయం. కానీ, కచ్చితంగా ఉంటా. ఇది నేను తీసుకున్న నిర్ణయం. నా బాధ్యత కూడా. ఇక్కడికి రాజకీయం కోసం రాలేదు. సమస్య పరిష్కారం కోసం వచ్చాను" అని గంగాధర్ అన్నారు. "మీరు న్యాయమైన డిమాండ్ల కోసం నిరసన చేస్తున్నారు. ప్రభుత్వం మీ డిమాండ్లను నెరవేర్చడం న్యాయం, మాలాంటివారు మీకు మద్దతివ్వడం న్యాయం. మీకోసం ఎంత దూరమైనా వస్తాను. నా శక్తిని మొత్తాన్ని ఇస్తాను" అని గంగాధర్ అన్నారు.ఇక తన గురించి చెప్తూ.. మరికొద్ది రోజుల్లో తనకు ఐపీఎస్ క్యాడర్ అవకాశం ఉండి, ఎస్పీ అయ్యే పరిస్థితులు ఉన్నా కూడా.. శక్తి ఉన్నప్పుడే సేవ చేయాలని తన డీఎస్పీ పదవికి రాజీనామా చేసిన రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. తాను అత్యంత బీదరికమైన జీవితం నుంచి వచ్చానని, అలాంటి వారిని ఎప్పటికీ మర్చిపోనని, వారి కోసం ఏదైనా చేయాలనే తపనే తనను రాజకీయాలవైపుకు మళ్లించిందని గుర్తు చేశారు. పోలీసుగా 200 అవార్డులు తీసుకున్న విషయాన్ని గుర్తు చేసిన ఆయన.. పొలిటీషన్ గా మంచి పేరు సాధించడం, సమాజానికి మంచి సేవ చేయడమే పెద్ద అవార్డని, అదే తన ఆశయమని గంగాధర్ అన్నారు.ఇక పోలీసులకు సమాజంలోని ఎలాంటి సమస్యలైనా అర్థం చేసుకోవడం, వాటికి పరిష్కారం వెతకడం బాగా తెలుస్తుందని గంగాధర్ అన్నారు. నిరసన సభలో ఆయన మాట్లాడుతూ "సమస్యల్ని అర్థం చేసుకోవడం పోలీసులకు బాగా తెలుసు. ఏ సమస్యపై నిరసన చేసినా, సంబంధిత అధికారులు రాకముందే పోలీసులు మాట్లాడి కన్విన్స్ చేసి, ధర్నా విరమింప చేస్తారు. అలాంటి రంగంలో 26 ఏళ్లు పని చేసి వచ్చాను. రాజకీయాల్లో ఆ అనుభవం చాలా ముఖ్యం. రాజకీయ నాయకుడిగా సమస్యల్ని అర్థం చేసుకోవడం పోలీసులకు బాగా తెలుసు. నా అనుభవం రాజకీయంగా చాలా ఉపయోగపడుతుంది" అని గంగాధర్ అన్నారు.

# ప్రజా పాలనలో అంతా మంచే చేస్తున్నాం

### నల్లగొండ ప్రాజెక్టుపై మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి సమీక్ష

### ఎస్ఎల్‌బిసి ప్రాజెక్ట్‌తో 4 లక్షల ఎకరాలకు నీరు

### దశాబ్దాల కలను నెరవేర్చడంలో అశ్రద్ధ వద్దు

### అధికారులకు సూచించిన మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణకు 2024లో చాలా మంచి జరిగిందని.. ప్రజాపాలనలో ప్రజలకు మంచి చేశామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో చిత్తశుద్ధితో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖలో పూర్తి పారదర్శకత విధానాలు అమలు చేస్తున్నామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు ఇచ్చేలా ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వివరించారు. నల్గొండ లోకసభ స్థానం పరిధిలోని నీటిపారుల ప్రాజెక్టులపై జలసౌధలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఉత్తమ్ సమీక్షించారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఇంజినీర్లు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఎస్ఎల్‌బిసి ప్రాజెక్ట్ 4 లక్షల ఎకరాలకు నీళ్లిచే ప్రాజెక్ట్ అని, ఎస్ఎల్‌బిసి, బ్రాహ్మణవెల్లాంల నాకు ప్రథమ ప్రాధాన్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్లు పనిచేయరని, కాంట్రాక్టర్ పని చేయకపోతే మంత్రిరికి చెప్పాలన్నారు. నల్గొండ ప్రజల దశబ్దాల కల ఎస్ఎల్‌బిసి అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..దయచేసి అధికారులు కంటితుడుపు పనులు చేసే ప్రయత్నం చేయకండని ఆయన సూచించారు. సీరియస్ గా పని చేస్తే అనుకున్న సమయానికి ప్రాజెక్ట్ పూర్తి చేయొచ్చన్నారు. ఎస్ఎల్‌బిసి ఒక వరల్డ్ వండర్.. అది పూర్తయితే.. ప్రపంచమంతా వచ్చి చూస్తుందని, చాలా భాద్యతతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. మా బ్రదర్ 26 బోర్లు వేసినా నీళ్లు రాలేక పంట వదిలేశారు.. నల్గొండ అంత విపత్కర పరిస్థితిలో ఉందని, ముఖ్యమంత్రి , ఇరిగేషన్ మంత్రి , డిప్యూటీ సీఎం అందరూ సపోర్ట్ చేస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. అమెరికా ఇంజనీర్లతో కలిసి పనుల్ని వేగవంతం చేయండని, ప్రాజెక్ట్ కోసం ఏం కావాలన్నా చేసే మంత్రిగా నేనున్నానన్నారు. చిన్న చిన్న సమస్యలతో పనులు ఆపడంపై సీరియస్ అయిన మంత్రి కోమటిరెడ్డి.. ఎంత ఆలస్యం అయితే అంత ఖర్చులు పెరుగుతాయన్నారు. అమెరికన్ ఇంజినీర్లు ఆనాడు మిషన్ అమర్చిన రోజు 3 మూడు రోజులు ప్రాజెక్ట్ దగ్గరే ఉన్నానని, అదిపూర్తి అయితే, ఫర్ షోర్ నుంచి. నీళ్లు తీసోకవచ్చన్నారు. ఈ ప్రాజెక్టుల విషయంలో నిధుల కొరత రాకుండా చూస్తున్నానని మంత్రి కోమటిరెడ్డి అన్నారు.

# ఐఆర్‌సీటీ మళ్లీ డౌన్

### ఇది నెలలో మూడోసారి.. తీవ్ర అసహనానికి గురైన ప్రయాణికులు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజమ్ కార్పొరేషన్ వెబ్‌సైట్ మరోసారి డౌనయ్యింది. మంగళవారం ఉదయం ఆశ్చర్యకరంగా తత్కాల్ టికెట్ బుకింగ్ సమయంలోనే వెబ్‌సైట్ మొరాయించింది. దాంతో యూజర్లు తీవ్ర ఇబ్బందిపడ్డారు. ప్రస్తుతం వెబ్‌సైట్‌ను సరిదిద్దే పనులు కొనసాగుతున్నాయని, అందువల్ల కొంతసేపు టికెట్ బుకింగ్‌లు, కాన్సిలేషన్‌లు చేయడం వీలుపడదని ప్రకటించారు. కాగా, ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ డౌన్ అవడం ఈ నెలలో ఇదే తొలిసారి కాదు. ఇప్పటికే రెండు సార్లు ఈ సమస్య వచ్చింది. తాజాగా మూడోసారి సమస్య తలెత్తింది. డిసెంబర్ 26న ఏకంగా గంటన్నర పాటు బుకింగ్స్ నిలిచిపోయాయి. అంతకు ముందు డిసెంబర్ 9న కూడా వెబ్‌సైట్ రెండు గంటలపాటు సతాయించింది. ఇప్పుడు న్యూ ఇయర్ సందర్భంగా టూర్ ప్లాన్ చేసుకున్నవాళ్లు టికెట్ బుక్ చేసుకుందామంటే సమస్య తలెత్తింది. వెబ్‌సైట్ ట్రాకర్ డౌన్ డిటెక్టర్ ప్రకారం దాదాపు 47 శాతం మందికి వెబ్‌సైట్ యాక్సెస్ కాలేదు. 42 శాతం మందికి యాప్ ఓపెన్ కాలేదు. 10 శాతం మంది టికెట్ బుకింగ్ చేసుకోలేకపోయారు. ఉదయం 10 గంటల నుంచి యూజర్లు పలు సమస్యలు ఎదుర్కొన్నారు. దీనిపై రైల్వేశాఖ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. గతంలో రెండుసార్లు సైట్ డౌన్ అయినప్పుడు కూడా రైల్వే శాఖ ఎలాంటి స్పందన తెలుపలేదు. కాగా ఈ నెలలో మూడు సందర్భాల్లోనూ తత్కాల్ టికెట్లు ప్రారంభం కావడానికి సరిగ్గా 10 నిమిషాల ముందే ఉదయం 9.50 గంటలకు సైట్ డౌన్ కావడం గమనార్హం.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

బుధవారం, 1 జనవరి 2025 పేజీలు : 8




### వర్గీకరణపై ప్రభుత్వానికి సమగ్ర నివేదిక



వార్త 8లో

# పేదలకు మెరుగైన వైద్యం

## డాక్టర్లపై మండిపడ్డ కలెక్టర్

ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేద ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రభుత్వ వైద్యాధికారులను ఆదేశించారు.మంగళవారం ఆమె నల్గొండ జిల్లా మిర్యాలగూడ సమీపంలోని ఆలగడప ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని, మిర్యాలగూడ పట్టణం ప్రకాష్ నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఆకస్మికంగా తనిఖీ చేశారు.మిర్యాలగూడ మండలం ఆలగడప ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వస్తున్న ఔట్ పేషెంట్లు, పిహెచ్సిలో గత ఆరు నెలల్లో నిర్వహించిన ప్రసవాలు ,ఇన్ పేషెంట్లు, మాత, శిశు మరణాల సంఖ్య తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.



వార్త 2లో



### బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా హరిప్రసాద్ నియామకం

వార్త 8లో



### ఘనంగా డొంకెన బాలరాజు గౌడ్ జన్మదిన వేడుకలు

వార్త 8లో

### పదవతరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాదించాలి.

బాలెంల హై స్కూల్ ని సందర్శించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

తెలంగాణ పర్యాటక సంస్థ చైర్మన్ పటెల్ రమేష్ రెడ్డి



వార్త 8లో

## కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



వార్త 2లో



### జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

వార్త 8లో

# పేదలకు మెరుగైన వైద్యం

## డాక్టర్లపై మండిపడ్డ కలెక్టర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేద ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రభుత్వ వైద్యాధికారులను ఆదేశించారు.మంగళవారం ఆమె నల్గొండ జిల్లా మిర్యాలగూడ సమీపంలోని ఆలగడప ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని, మిర్యాలగూడ పట్టణం ప్రకాష్ నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఆకస్మికంగా తనిఖీ చేశారు.మిర్యాలగూడ మండలం ఆలగడప ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వస్తున్న ఔట్ పేషెంట్లు, పిహెచ్సిలో గత ఆరు నెలల్లో నిర్వహించిన ప్రసవాలు ,ఇన్ పేషెంట్లు, మాత, శిశు మరణాల సంఖ్య తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆలగడప పిహెచ్సిలో ప్రసవాల సంఖ్య తక్కువగా ఉండడం, ఈ ప్రాంతంలో అనేకమంది ప్రజలు వీధి కుక్కల బారిన పడటం వంటి వాటిపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్కే.మోయిజ్, డిప్యూటీ డిఎంహెచ్వో గీతా వాణిలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు వీధి కుక్కల బారిన పడకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. ప్రసవాల రిజిస్టర్ ను ఆమె పరిశీలిస్తూ తక్కువ ప్రసవాలు కావడంపై ప్రశ్నించారు. బాగా అభివృద్ధి చెందిన మిర్యాలగూడ లాంటి ప్రాంతంలో మాత ,శిశు మరణాల సంఖ్య ఎక్కువగా ఉండడం, అదేవిధంగా ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులు, ఆర్ఎంపీల వద్దకు వెళ్లడం బాధాకరమని అన్నారు. డిసెంబర్ నెలకు సంబంధించిన ప్రసవాల తేదీల రిజిస్టర్ ను పరిశీలించారు. ప్రసవాల శాతం తక్కువగా ఉండడం ఆమె గమనించారు. ప్రభుత్వ ఆస్పత్రి ద్వారా మంచి సేవలు అందిస్తే ప్రజలు ప్రైవేట్ హాస్పటల్లకు ఎందుకు వెళతారని ప్రశ్నించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్ నగర్ లో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన రహదారిలో ఇరుకైన గదుల్లో నిర్వహించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసినప్పటికీ ఇంకా ఎందుకు నిర్మాణాన్ని చేపట్టలేదని ఈఈని, కాంట్రాక్టర్ ను ప్రశ్నించారు. తక్షణమే యుపిహెచ్సి భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఎన్ఎస్పి పిహెచ్సి నిర్మాణాలను తక్షణమే చేపట్టవలసిందిగా ఆదేశించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య, ఔట్ పేషెంట్లు, సర్జరీలు, ఇన్ పేషెంట్లు తదితర అన్ని వివరాలను యుపిహెచ్సి డాక్టర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ధరణి పెండింగ్ కేసులపై ఆమె సబ్ కలెక్టర్ ఎంనారాయణ్ అమిత్, తహసిల్దారు ఎన్.హరిబాబుతో సమీక్షించారు.పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని సూచించారు.అవంతిపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో మిర్యాలగూడ, ఆలగడప ప్రాథమిక సహకార సంఘాల ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో దాన్యం తడిసినందున తీసుకోవడం లేదని కొంతమంది రైతులు జిల్లా కలెక్టర్ దృష్టి తీసుకురాగా, వెంటనే జిల్లా వ్యవసాయ, పౌరసరఫరాల శాఖ అధికారులతో మాట్లాడి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని అవంతీపురం పంపించి వివరాలు తెలుసుకుని ధాన్యం నాణ్యత ప్రమాణాల ఆధారంగా వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ లేబర్ రూమ్, జనరల్ వార్డ్ లను తనిఖీ చేసి ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ప్రలు, తదితర అంశాలపై ఆసుపత్రి సూపరింటిండెంట్ శ్రీనివాస్ సమరథ్ తో మాట్లాడుతూ మాత శిశు మరణాలు సంభవించకుండా పౌష్టికాహారం తీసుకోవడం, పరీక్షలను సకాలంలో చేయించుకోవడంపై గర్భిణీలు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రైవేట్ ఆస్పత్రి నుండి రోగం ముదిరిన తర్వాత చివరిక్షణంలో ప్రభుత్వాసుపత్రులకు వస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి రోగులను ప్రైవేట్ ఆసుపత్రులు పంపకుండా చూడాలని, వాటిని నియంత్రించాలని ఆదేశించారు. ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రి వైపు వెళ్లకుండా మంచి వైద్య సేవలను అందించి ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని పునరుద్ఘాటించారు. మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో 100 ప్రసవాలు అవుతున్నాయని తెలుసుకొని ఆసుపత్రిలో 400 వరకు ప్రసవాలు నిర్వహించే అవకాశం ఉందని, అందువలన ప్రసవాల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని ఆమె ఆసుపత్రి సూపరింటీండెంట్ ను, డిప్యూటీ డిఎంహెచ్ఓ లను ఆదేశించారు. ఇందుకోసం అవసరమైతే ఏరియా ఆసుపత్రిలో మరిన్ని సౌకర్యాలను కల్పిస్తామన్నారు. ఇటీవల రాష్ట్రప్రభుత్వం ఏరియా ఆసుపత్రికి ఆధునాతన 108 అంబులెన్స్ వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందని అయితే వాటిని పేద రోగులకు మాత్రమే ఏర్పాటు చేయాలని, ఒకవేళ అలా కాకుండా ప్రైవేట్ కు పంపినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆస్పత్రిలో కాన్పుల వార్డులో రోగుల సహాయకులు పూర్తి పరిశుభ్రత పాటించడం, హ్యాండ్ వాష్ చేసుకున్న తర్వాతనే లోపలికి అనుమతించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జనరల్ వార్డు ను సందర్శించి డాక్టర్లందరూ అన్ని వార్డులలో తప్పనిసరిగా నూరు శాతం హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లేనట్లయితే అవసరమైతే బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తామని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ అమిత్ మిర్యాలగూడ తహసిల్దార్ ఎన్.హరిబాబు, ఎంపీడీఓ శేషగిరిశర్మ, మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఎస్.గీతావాణి, మున్సిపల్ డిఇఇ వెంకన్న, ఆలగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్కే మోయిజ్, ప్రకాష్ నగర్ అర్బన్ పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ తులసిరాం, వైద్యులు ఉన్నారు.

# కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు విద్యార్థినులు కష్టపడి చదవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, మిర్యాలగూడ డివిజన్ కేంద్రంలోని జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పదో తరగతి సెక్షన్ ఈ–3 ఈ 1లకు వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు.
పదో తరగతి ఈ –3 సెక్షన్లో గణితంపై ముఖ్యంగా సంభావ్యతపై విద్యార్థినులను ప్రశ్న, జవాబులు అడగడమే కాకుండా, బోర్డుపై లెక్కలను వేసి సమాధానాలను రాబట్టారు. మీకు ఏ సబ్జెక్టు అంటే ఇష్టం? ఏ టీచర్ ఇష్టం ?ఎంతమంది హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్నారని? పాఠశాలలో విద్యాబోధన ఎలా ఉందని? భోజనం ఎలా ఉందని? తదితర వివరాలన్నింటిని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాల వంటగదిని తనిఖీ చేశారు. వంటగదిలోకి బల్లులు, పురుగులు వంటివి రాకుండా కిటికీలకు మెష్ ఏర్పాటు చేయాలని ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమారిని ఆదేశించారు. అలాగే నూతనంగా ఏర్పాటు చేసిన డైనింగ్ హాల్లో ఫ్యాన్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్తినిలతో మాట్లాడుతూ బాగా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, పదవ తరగతి అన్నింటికి పునాది వంటిదని చెప్పారు. సమయం వృధా చేసుకోకుండా అన్ని అంశాల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. పాఠశాల హెడ్మాస్టర్ తో ఆమె మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థినుల సంఖ్య, విధ్యా బోధన, భోజనం, ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారిని కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, మండల విద్యాశాఖ అధికారి బాలు, ఉన్నారు.

# శ్రీ బాల వీరాంజనేయ ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక...

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

నర్మెట గ్రామంలో శ్రీ బాల వీరాంజనేయ ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నుకోన్నారు. అధ్యక్షుడిగా నాగపురం కృష్ణ. ఉపాధ్యక్షుడిగా లింగంపల్లి రాజు. ప్రధాన కార్యదర్శిగా గంగిశెట్టి శ్రీనివాస్. కార్యదర్శిగా కలకుంట్ల బాబు. రైటర్ గట్టు మల్లేశం గట్టు రాజు. ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

2025 సంవత్సరం అందరికీ శాంతి సంతోషం ఆరోగ్యం అభివృద్ధి కలిగించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు,మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన చిట్టచివరి కుటుంబ వరకు చేరేలా అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ సమిష్టి కృషితో ముందుకు వెళుతున్నారని పేర్కొన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితాలు ఆనందమయం కావాలని కోరారు.



# ఆహ్లాదానికి నెలవుగా పార్కుల సుందరీకరణ..

## జడ్.సీ ఉపేందర్‌రెడ్డి

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



ఐటీ పరిశ్రమలు అధికంగా ఉన్న శేరిలింగంపల్లి జోన్‌లో మాల్స్?? హాల్స్??కు ప్రత్యాన్మాయంగా ఆహ్లాదాన్ని అందించేలా పార్కులను తీర్చిదిద్దుతున్నట్లు శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే థీమ్ పార్కులను అధ్భుతంగా తీర్చిదిద్దినట్లు స్పష్టం చేసారు. జోన్ పరిధిలో జోనల్ కమీషనర్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా మాదాపూర్‌లోని కావూరి హిల్స్?? పార్కును అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ అధ్భుతమైన థీమ్‌లతో రూపొందించిన పార్కులు జోన్‌కే ప్రత్యేకంగా నిలుస్తున్నాయని, వాటి స్ఫూర్తితోనే కాలనీలలోని పార్కులను పూర్తి స్తాయిలో సుందరీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. వాకింగ్ ట్రాక్, చిన్నారులకు ఆట పరికరాలు, పచ్చదనం, ప్రహరీ గోడలపై అందమైన , వ్యాయామానికి స్ఫూర్తినిచ్చే చిత్రాల పేయింటింగ్ చేపడుతున్నామన్నారు. కాలనీలలోని ప్రతి పార్కును సుందరంగా తీర్చిదిద్దటం ద్వారా ఉదయం సాయంత్రం వేళలో కాలనీ వాసులు ఆహ్లాదం కోసం సేద దీరేలా అందుబాటులోకి తీసుకువస్తామని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. కావూరి హిల్స్?? పార్కులో మరమ్మతు పనులను వేగం పెంచాలని, కాలనీలో ఎస్బీఐ బ్యాంకు సమీపంలో అదనంగా పార్కు అభివృద్ధి కోసం అంచనాలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పుడున్న వాటికి తోడు అదనంగా ఏర్పాటుకు అవకాశం ఉన్న చోట తప్పకుండా వాటిని తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. కాలనీ సంఘాలు సైతం పార్కుల పరిశుభ్రతపై దృష్టి కేంద్రీకరించాలని, పరిసరాలు దుర్వినియోగం కాకుండా చూడాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీ మోహన్‌రెడ్డి, ఈ ఈ కేవీఎస్ఎన్ రాజు, నాగిరెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# డ్రమ్స్ సీడర్ విధానంపై రైతులకు అవగాహన కల్పించిన ఏవో గుమ్మడి వీరభద్రం



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని కాట్రపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం ఆధ్వర్యంలో డ్రం సీడర్ విధానంలో వరి సాగు పద్ధతి పై రైతులకు అవగాహన కల్పించారు. పొలాన్ని దమ్ము చేసి నేరుగా వరి నాటే విధానాన్ని క్షేత్రస్థాయి ప్రదర్శన ద్వారా రైతులకు అవగాహన కల్పించి దీనివల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఈ పద్ధతి ద్వారా ఒక ఎకరాకు 12 కిలోల విత్తనం సరిపోతుందని కూలీల ఖర్చు చాలా వరకు తగ్గుతుందని, దీని ద్వారా కూలీల కొరతను అధిగమించవచ్చు అని, ముందుగానే పంట కూతకు వచ్చే అధిక దిగుబండిస్తుందని ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో లో ఏఈఓ పసరగొండ మనస్విని రైతులు కడుదురి నరేష్, బూడిద రవి తదితరులు పాల్గొన్నారు.

# అపరమేధావి డా.గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ఘనంగా సన్మానం

### -లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ బి. శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సన్మానం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపర మేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి కి ఖమ్మంలో బొల్లికొండ శ్రీనివాస్ ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో హాస్పిటల్ చైర్మన్ మరియు లయన్స్ క్లబ్ ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ బొల్లి కొండ శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా శాలువతో ఘనంగా సన్మానం నిర్వహించారు.డాక్టర్ దివ్యమూర్తి ప్రతిభను చూసి ఈ సన్మానం చేసినట్లు డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని డా. దివ్యమూర్తి తెలియజేశారు. తనకు ఇప్పటివరకు 88 చోట్ల సన్మానం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మై కంప్యూటర్ ఎడ్యుకేషనల్ వ్యవస్థాపకులు బూర సైదారావు గౌడ్ గౌడ సంఘం ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుర్గాప్రసాద్ గౌడ్ కొమ్ము ప్రసాద్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తొలగించినా... మళ్ళీ నిర్మాణం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

కోట్ల రూపాయల వ్యయంతో ఒక వైపు రోడ్ల విస్తరణ పనులు సాగుతుండగా, మరో వైపు ఉన్న రోడ్డుపై మెట్లు, మ్యాన్ హెూల్స్ నిర్మిస్తున్న తొలగించే నాథులు కనపడటం లేదు. పాఠశాలలు, కళాశాలలు, వైద్యశాలలు, భారీ ట్రాఫిక్ ఉన్న చర్చి రోడ్డుపై మెట్లు, మ్యాన్ హెూల్స్ నిర్మించి 33 అడుగులే ఉన్న రొడ్డును మరింత ఇరుకు చేశారూ. రెండడుగులు ముందుకు వచ్చి నిర్మించారని వార్త దినపత్రికల్లో ప్రచురించగా టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి తొలగించారు. మళ్లీ నిర్మాణం చేశారని లాడ్జి యజమాని చర్యపై ప్రజలు ఆశ్చర్య పోతున్నారు. తొలగించిన మళ్లీ మళ్లీ నిర్మించడమేమిటి అని అంటున్నారు.



# నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రియదర్శిని మేడి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



2025 సంవత్సరం అందరికీ శాంతి సంతోషం ఆరోగ్యం అభివృద్ధి కలిగించాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రియదర్శిని మేడి అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా బి ఎస్ పి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితాలు ఆనందమయం కావాలని కోరారు.

# కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి నోటీసులు

**కొడంగల్, అక్షిత ప్రతినిధి:**



కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి బొమ్మరేస్పేట్ పోలీసులు నోటీసులు ఇచ్చారు. కాంగ్రెస్ నేత శేఖర్ పై రోటి బండ తాండవాసులు దాడి చేసిన సంఘటనలో జనవరి 2న విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఇప్పటికే రోటి బండ తండా ఘటనలో ఏ1 నిందితుడు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి కి హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ పై ఉండి కూడా షరతులను ఉల్లంఘిస్తూ ప్రెస్ మీట్ పెట్టారని బొమ్మరిస్పేట్ పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రేపు విచారణకు రావాలని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి నోటీసులు పంపించారు.

# రైతు ఆత్మహత్యా ప్రయత్నం పై తీవ్రంగా స్పందించిన ఎమ్మెల్సీ తాతా మధు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామ పంచాయితీలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన రైతు కనుమతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి చెందిన సొంత స్థలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దౌర్జన్యంగా పోలీసు సహకారంతో అక్రమంగా సిసి రోడ్డు నిర్మాణం చేయడాన్ని తట్టుకోలేక శ్రీనివాసరెడ్డి పురుగుమందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయడం జరిగింది. గతంలో శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ అధికారులకు పలు సందర్భాలలో ఈ సమస్యపై విజ్ఞప్తి చేసిన పట్టించుకోకపోవడంతో తన ఆత్మహత్యతోనైనా తన కుటుంబానికి న్యాయం జరుగుతుందని భావించి నిన్న (సోమవారం) ఉదయం ఆత్మహత్య యత్నానికి పాల్పడడం జరిగింది. ఈ విషయం తెలిసిన వెంటనే ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఖమ్మం పోలీసు కమిషనర్ ని కలిసి శ్రీనివాస్ రెడ్డి ఆత్మహత్య సంఘటనపై విచారణ జరిపి బాధ్యులపై వెంటనే చర్య తీసుకోవాలని మరియు వారి కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. శ్రీనివాస్ రెడ్డి ఆత్మహత్య ప్రయత్నం అనంతరం వారి భార్యను అక్రమంగా పోలీసు కస్టడీలో ఉంచిన సత్తుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ విచారణ చేసి శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న శ్రీనివాస్ రెడ్డిని వారు పరామర్శించడం జరిగింది.

# భారత రాజ్యాంగానికి 75 సంవత్సరాలు ఓ.బీ.సీ ల రాజకీయ అప్రాప్తత కార్యక్రమం..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



సోమాజిగూడ ప్రెస్ క్లబ్, హైదరాబాద్‌లో మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వకుల భరణం కృష్ణమోహన్ గారి ఆధ్వర్యం లో నిర్వహించిన భారత రాజ్యాంగానికి 75 సంవత్సరాలు: ఓ.బీ.సీ ల రాజకీయ అప్రాప్తత" అనే మేధో సమావేశంలో పాల్గొనే అవకాశం కలిగిందని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ సభలో ఓబీసీల చారిత్రక విస్మరణను ప్రస్తావించాను. భారత రాజ్యాంగ నిర్మాణంలో ఓబీసీలను పూర్తిగా పక్కన పెట్టడం, వారి హక్కులు, ప్రాతినిధ్యం, మరియు సామాజిక న్యాయంపై దాని ప్రభావం గురించి చర్చించడం జరిగింది. ఓ.బీ.సీ లకు సరైన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఎంతగానో ఉంది. రాజ్యాంగ పట్ల సవినయ గౌరవంతో పాటు, అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రాపర్తాదిన రాజకీయం అవసరం. ఈ సందర్భంలో, ఓబీసీల చరిత్రాత్మక విస్మరణను సరిదిద్దడానికి, ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో వారి పాత్రను పెంచడం ముఖ్యమని అభిప్రాయపడ్డారు. బీసీలు అంటే వెనుకబడిన తరగతుల వారు అనే కాకుండా తమ హక్కుల కోసం అభివృద్ధి కోసం ముందుకు దూకి శాంతియుతంగా సాధించుకునే వరకు పోరాడుతూనే ఉంటామని అన్నారు. మన బీసీలలో ఉన్న ప్రముఖ నాయకులు రాజకీయ నాయకుల వెనుక కాకుండా ముందుకు నాయకత్వ లక్షణాలు మన భావితరాలకు అందించాలని అదే బీసీల బానిస సంకెళ్లను తెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ యూనివర్సిటీ ఓబీసీ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు కిరణ్, ఓ.బి.సి ఫ్రంట్ మహిళా విభాగం వసుమతి యాదవ్, వనపర్తి జిల్లా మధు యాదవ్, కృష్ణ గౌడ్, వెంకటేష్ ముదిరాజ్, మున్నూరు కాపు సంఘం రాఘవేంద్ర, వడ్డెర సంఘం నాయకులు రాజు, రజక సంఘం నాయకులు అశోక్, నాయి బ్రాహ్మణ సంఘం, రజక సంఘం నాయకులు రాములు, ఈశ్వరయ్య, కుమ్మరి సంఘం నాయకులు కృష్ణయ్య, మ్యాదరి మహేంద్ర సంఘం నాయకులు నాగభూషణం, ఇగోలు పక్కన పెట్టి చిన్న పెద్ద తారతమ్యాలు పక్కన పెట్టి ఐక్యమత్యంతో రాబోయే సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి కౌన్సిలర్ వార్డ్ మెంబర్ కార్పొరేటర్ ఎన్నికలలో దామాషా పద్ధతిన రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు ఐక్యమత్యమే మహాబలం అని అన్నారు మన ఓట్లు మనం వేసుకుని మనం రాజ్యాధికార సాధించు కోవాలని అన్నారు. అన్ని వెనుకబడిన కులాల సంఘాలు ఏకమై రాజ్యాధికారం సాధించుకోవాలని పిలుపునిచ్చారు బేరి రామచందర్ యాదవ్.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజల జీవితాల్లో ఈ నూతన సంవత్సరం సుఖశాంతులు నింపాలని, కొత్త ఆశలు, ఆకాంక్షలతో ఉత్సాహంగా నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టాలని కోరుకుంటున్నాను. 2025 సంవత్సరం ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షింస్తున్నాను. ప్రజలందరు ఆయురారోగ్యాల తో, సుఖ సంతోషాలతో ఉండాలని అభిలాషిస్తున్నాను. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని, ఎల్లవేళలా మంచి జరగాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని, ఇదే స్ఫూర్తితో కొత్త సంవత్సరంలో రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తూ రాష్ట్రం ప్రగతి పథాన పయనింపజేసేందుకు సీఎం రేవంత్ రెడ్డికి భగవంతుడు మరింత శక్తిని ప్రసాదించాలని కోరుకుంటున్నాను.



2024లో ఎదురైన అనుభవాలను సానుకూలంగా మల్చుకుని, 2025నూతన సంవత్సరంలో మరింత పట్టుదల, కృషితో ఎలాంటి సవాళ్లనైనా దీటుగా ఎదుర్కొని విజయాలను కైవసం చేసుకోవాలని ఆకాంక్షిస్తూ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి గెలుపునందించే సంవత్సరం కావాలని కోరుకుంటున్నాను. రాష్ట్ర ప్రజలతో పాటు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.

# సీఎం కప్ - 2024 రాష్ట్ర స్థాయి పారా క్రీడలకు జిల్లా నుంచి ఎంపికైన 24 మంది తరలింపు: జిల్లా క్రీడల శాఖ అధికారి వెంకట్ రెడ్డి...




**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సీఎం కప్ - 2024 టోర్నమెంట్ లో భాగంగా హైదరాబాదులోని గచ్చిబౌలిలో గల జీఎంసీబీ స్పోర్ట్స్ స్టేడియంలో 2025, జనవరి 1, 2వ తేదీల్లో (రెండు రోజుల) పాటు నిర్వహించే రాష్ట్ర స్థాయి పారా క్రీడలకు జిల్లా నుంచి ఎంపికైన (24) మంది దివ్యాంగ క్రీడాకారులను జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం నుంచి క్రీడల శాఖ అధికారి వెంకట్ రెడ్డి పచ్చ జెండా ఊపి తరలించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ క్రీడాకారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆకర్షణీయ ప్రకటనలకు మోసపోవద్దు

## ఎస్ఐ జి.ముత్తయ్య

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి**

సెల్ ఫోన్ లో వచ్చే వివిధ రకాల ప్రకటనలను చూసి మోసపోవద్దని ఎస్ఐ ముత్తయ్య అన్నారు. మంగళ వారం హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో విద్యార్థులకు పలు అంశాలపై మంగళవారం అవగాహన కల్పించారు. విద్యార్థులు చదువుకు సంబంధించిన అంశాలను మాత్రమే చూసి తెలుసుకోవాలని, ఇంటర్నెట్లో వచ్చే వివిధ లింకులను ఓపెన్ చేసి వ్యక్తిగత విషయాలను వాళ్లకు తెలియజేసి వారి బారిన పడకుండా ఉండాలని తెలియజేశారు. యుక్త వయసులో ఉన్న బాలికలు ప్రేమ అనే అంశానికి దూరంగా ఉండి తల్లిదండ్రులు, గురువులు చెప్పిన విధంగా నడుచుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. జులాయి గా తిరిగే వారి వలలో పడి మోసపోవద్దని సూచించారు. కొందరు ఫేస్బుక్ ఇంస్టాగ్రామ్ తదితర సామాజిక మాధ్యమాలలో ఆకర్షనీయంగా కొటేషన్స్ చిత్రాలను పెట్టి యువతులను మభ్యపెడుతరు అని,అదేవిధంగా గంజాయి ఇతర మార్గద్రవ్యాలు జోలికి వెళ్ళొద్దని ఎవరైనా వినియోగిస్తుంటే పోలీసులకు సమాచారం అందించాలని దాన్ని రహస్యంగా ఉంచుతామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు, ఏఎస్ఐ రమేష్, డీన్ ప్రేమ్ సాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్యాపేట అక్షిత బ్యూరో**

సూర్యాపేట గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూర్యాపేట జిల్లా సూర్యపేట మండలం ఇమాంపేట గురుకుల పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్ (జిల్లా కోఆర్డినేటర్) సిహెచ్. పద్మ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో 2025౼2026 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతిలో ప్రవేశాలకు గానురాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు లక్ష్యంతో ఎస్సీ ఎస్టీ బీసీ జనరల్ కేటగిరీలలో గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఆసక్తిగల విద్యార్థులు డిసెంబర్ 21వ తేదీ నుండి ఫిబ్రవరి ఒకటవ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.2024౼25వ విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉమ్మడి ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు చేసుకునేందుకు అర్హులుగా తెలిపారు.4వ తరగతి చదువుతున్నట్లుగా ధ్రువీకరణ పత్రం తీసుకోవాల్సి




ఉంటుందన్నారు.2025 ఫిబ్రవరి 23న గురుకుల విద్యాసంస్థల్లో 5వ తరగతి ప్రవేశాలకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని వెల్లడించారు. విద్యార్థులు దరఖాస్తులను %ట్ట్రిజూ్:/స్త్రఎివ్ . ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ% వెబ్సైట్లో సమర్పించాలని సూచించారు.విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. పూర్తి వివరాలకు ఇమాంపేట గురుకుల పాఠశాల కళాశాలలో సంప్రదించాలని తెలిపారు.

# నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## నూతన సంవత్సరంలో పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

## మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు ఎర్నేని

**కోదాడ అక్షిత ప్రతినిధి**





కోదాడ నియోజకవర్గ ప్రజలక, ఈ నూతన సంవత్సరంలో సుభిక్షంగా ఉండాలని మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఆయన నివాసంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. తన అభిమాను లు పార్టీ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. నూతన సంవత్సరంలో అందరి జీవితాలలో వెలుగులు నిండాలని, ఆయన ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సంవత్సరంలో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్నేని కుసుమ, నెమ్మది దేవమనిప్రకాష్ బాబు, రావిల్ల కృష్ణారావు, యూత్ అధ్యక్షులు పోటు కోటేశ్వరరావు,టెంట్ హౌస్ ప్రసాద్, పారా వెంకటేశ్వరరావు, మైలారి శెట్టి భాస్కరరావు, పెద్దినేని రామారావు, ఒంటి పులి శ్రీనివాస్, ముత్తవరపు రామారావు, నల్లపనేని కృష్ణారావు, ముత్తవరపు కోటేశ్వరరావు, ముంద్రా రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు కుట్టు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

మహిళలు కుట్టు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా బిఆర్ఎస్ నాయకులు, పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 45 వ వార్డులో గండూరి జానకమ్మ రామస్వామి మెమోరియల్ వాటర్ ప్లాంట్ లో నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి మాట్లాడారు. లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి సహకారంతో గత సంవత్సరం పాటుగా సుమారుగా 200 మంది మహిళలకు కుట్టు శిక్షణ నేర్పి సర్టిఫికెట్లు అందజేయడం జరిగిందన్నారు. మహిళలు ఈ కుట్టు శిక్షణ ద్వారాసుమారుగా ప్రతినెల10వేలరూపాయలుసంపాదించుకోవచ్చు అని తెలిపారు. ఒక్కో బ్యాచ్ కు 40 మంది చొప్పున 5 బ్యాచులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆసక్తిగల మహిళలు కుట్టు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.



# విద్యార్థి పోరాటాల వేగు చుక్క ఎస్ఎఫ్ఐ




**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

విద్యార్థి పోరాటాల, వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని చేర్యాల డివిజన్ కార్యదర్శి భరత్ కుమార్అన్నారు. మంగళవారం రోజున ఎస్ఎఫ్ఐ కొమురవెల్లి మండలకమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ హాజరయ్యారు. స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం, అనే నినాదంతో ఉన్న జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1970లో డిసెంబర్ నెలలో ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలో ఏర్పడిందన్నారు. విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ పోరాటాలను కొనసాగిస్తూ. ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘం గా అవతరించిందన్నారు.నాటి నుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఈ భారత దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు వెళు తుందన్నారు. దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు. ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తాడూరి ప్రకాష్, రాఘవ,చందు,భాను ప్రసాద్,విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజేశ్వరి వృద్ధ అనాధ ఆశ్రమం కి చెందిన స్థలాన్ని ఆక్రమించేందుకు యతిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు నిర్వాహకులు.

కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి :
ఆల్విన్ కాలనీ డివిజన్ లోని రాజేశ్వరి వృద్ధ అనాధ ఆశ్రమం కి చెందిన స్థలాన్ని కొందరు ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని నిర్వాహకులు వాపోయారు. గతంలో జి సత్తయ్య దగ్గర తాను 16 లక్షల రూపాయలు వెచ్చించి స్థలాన్ని కొన్నానని ఇప్పుడు అతని కుమారుడు నర్సింగ్ వచ్చి బెదిరింపులకు గురి చేయడమే కాకుండా దాడికి పాల్పడుతున్నారని ఆరోపించారు. తనకు బిజెపి నేతల అండ ఉందని తాను అడిగినంత డబ్బు ఇవ్వాలని లేదంటే స్థలాన్ని ఖాళీ చేసి వెళ్లిపోవాలని బెదిరింపులకు పాల్పడుతున్నారని నిర్వాహకులు వాపోయారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడ అనాధ ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నామని హైదరాబాద్ వ్యాప్తంగా ఉన్న అనాధ వ్యక్తులను వృద్ధులకు ఇక్కడ నివాసం కల్పిస్తున్నామని ఇప్పుడు ఇలా చేస్తే మేము ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొందని వాపోయారు. గత కొన్ని రోజులుగా ఇలానే బెదిరింపులకు పాల్పడుతున్నారని ఇప్పటికే స్థానిక జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో సైతం ఫిర్యాదు చేశామని తమకు న్యాయం చేయాలని కోరారు.



# సంవత్సర కాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఎమ్మెల్యే వేముల వీరేశం

## మీడియాతో ముఖాముఖి

అక్షిత బ్యూరో నల్గొండ

నకరేకల్ పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే ఒక సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా నియోజకవర్గంలో చేసినటువంటి అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై మీట్ ద ప్రెస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ పాతకాలంలో ఈ మూసీ నీళ్లు త్రాగేవారు ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ మూసికి వచ్చే నీటితో మూసి పరివాహ ప్రాంత రైతాంగం మరియు పరిసర ప్రజలందరూ కూడా ఆరోగ్యకరమైనటువంటి జీవితాన్ని ఆరోగ్యకరమైనటువంటి పంటలను ఆరోగ్యకరమైనటువంటి నీళ్లను సేవిస్తారు అని చెప్పేసి ఈ ప్రాంత ప్రజల ప్రతినిధులుగా మా మంత్రులు మా ఎమ్మెల్యేల అందరం కూడా మాట్లాడుకొని దానికి స్పందించినటువంటి ముఖ్యమంత్రి మూసికి ఎన్ని నిధులు ఖర్చయినా మూసిని ప్రక్షాళన చేస్తామని చెప్పారు మూసీ ద్వారా వచ్చేటటువంటి మురుగును తొలగించి నల్లగొండ జిల్లా ప్రజలకు రంగారెడ్డి జిల్లా ప్రజలకు మంచినీళ్లను ఇస్తామని ప్రకటించడంతోని ఈ ప్రాంత ప్రజలు మొత్తం కూడా ఆనందంతో సంతోషంతో ఉన్నటువంటి పరిస్థితుల్లో కొన్ని రాజకీయ పార్టీలు కుట్రపూరితంగా మూసి ప్రక్షాళన ను అడ్డుకునే ప్రయత్నం చేస్తాం మూసి ప్రక్షాళన జరగకుండా చూసే అటువంటి ఒక ప్రయత్నం చేస్తున్నారు దీన్ని చేయటం ద్వారా ఈ ప్రాంత ప్రజలకు జరిగే నష్టాలపై ఒక ఆలోచన చేసి ముఖ్యమంత్రి స్వయంగా తనే గ్రౌండ్లోకి దిగి ప్రజలు ఏమి అనుకుంటున్నారు అని ప్రజలతో మాట్లాడి ఆ మూసీ రివర్ వెంట నడుచుకుంటు ఆ రివర్ పక్కనుండేటువంటి రైతులతోని ఆ రివర్ పక్కనుండేటువంటి మత్స్యకారులతోని అక్కడ ఉండేటువంటి సప్పంద వర్గాల సప్పంద కులాల ప్రజలతో మాట్లాడి మూసి వెనుకట ఎట్లుంది అంటే మత్స్యకారులు మూసిలో చేపలు కనబడేవాని కానీ ఈరోజు మూసిలో పోసిన చేపలు కనబడకపోగా చేపలు పెరుగుతలేవు బతికే పరిస్థితి లేదని చెప్పారు గతంలో ఇక్కడ చందమామ చాపలు పట్టుకొని మేము బుక్క బుక్క కు ఒక చందమామను తినేటువంటి వాళ్ళం ఆనాటి రోజుల్లో కానీ ఈరోజు ఈ మూసి నీళ్లలో చేపలే బతుకుతలేవు కదా ఈ నీళ్లతోనే మీరు వ్యవసాయం ఎట్లా చేసుకుంటారు అని రైతులును అడిగితే వ్యవసాయం ఈ నీళ్లతో సేద్యం చేసుకుంటే నాట్లేసేటటువంటి కూలీలకు,పొలం దున్నుతున్నటువంటి రైతులకు దురదలు వచ్చేసి పుండ్లు అవుతున్నాయి అని వాపోయారన్నారు మూసిలో వేసిన చాపలు ఇక్కడ బతకట్లేవు కానీ ఈ నీళ్లు కాలువ ద్వారా పోయిన తర్వాత చెరువులలో బతుకుతున్నాయి ఆ చెరువులలోని చేపలు పట్టుకున్నటువంటి వాళ్లకు అనారోగ్యంతో వచ్చి బెందులు వచ్చేసి హాస్పిటల్ పోతే ఇరవై,ముప్పై వేలు ఖర్చు అవుతున్నాయి అని చెప్పిన దానికి చలించిన ముఖ్యమంత్రి ఆ చివరి నుంచి ఈ చివరి వరకు మూసిని పరిశీలిస్తాను మీకు మూసిని ప్రక్షాళన చేసి నీలిచ్చే బాధ్యత నాది అని చెప్పిన తర్వాత నల్లగొండ జిల్లా ప్రజలకు ఒక విశ్వాసం నమ్మకం వచ్చింది ఆర్గనైజేషన్ చేసి మూసి మురికి నీళ్లను ప్రక్షాళన చేయకుంటే ఇది డేంజరస్ జోన్ గా ప్రకటించవలసినటువంటి పరిస్థితి వస్తుందని ఈరోజు ప్రతిపక్షాల ఆలోచించి మూసి ప్రక్షాళన అంటే ప్రజల పట్ల ప్రజల ప్రాణాల పట్ల వాళ్లకున్న చిత్తశుద్ధితో అర్థం చేసుకోవాలని చెప్పేసిన సందర్భంగా ఈ నియోజకవర్గ ప్రజలు 80% మూసి మీదనే ఆధారపడి బతుకుతాం మూసీ ద్వారా కేతపల్లి మండలంలో కొంత భాగం సూర్యాపేట కొంత భాగం సాగైతుంది మూసి ప్రాజెక్టులో మోటర్లు వేసుకోవడం ద్వారా నకరేకల్ మండలంలో కొన్ని గ్రామాల సాగు చేసుకుంటున్నారు రామన్నపేట,నార్కెట్పల్లి,కట్టంగూరు వరకు అలాగే ఆసిఫ్ నగర్ కాలువలోని నీళ్లు అట్లాగే శాలిగౌరారం మండలం వారికి కూడా కాలువ ద్వారా వస్తుంది పిళ్ళైపెల్లి కాలువకు వస్తుంది ధర్మారెడ్డి ద్వారా చిట్యాల రామన్నపేట నార్కట్పల్లి మండ లాలకు నీళ్లు వస్తాయి అంటే మా నియోజకవర్గం 80% మూసిలో నీళ్లు లేకుంటే మా నియోజకవర్గం ఎడారి అయితది రైతాంగం తీవ్రమైనటువంటి సంక్షోభంలో పడే ప్రమాదం ఉంది కాబట్టి ఈ 80% నియోజకవర్గాన్ని రక్షించి కాపాడే అందులో భాగంగానే ఈరోజు పిల్లాయి పెళ్ళి కాల్వకి ఎనబై ఆరు కోట్ల ఇరవై



రెండు లక్షలు, ధర్మారెడ్డి కాల్వకి ఇరవై మూడు కోట్ల తొంబై ఎనిమిది లక్షలు ఆ తర్వాత ఐటీపముల లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఎన్నికల్లో ముందు హడావుడిగా కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు కానీ గాలికొదిలేశారు ఈ సందర్భంగా మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిన్న టి రోజున దీనికి సంబంధించిన ఏజెన్సీ వాళ్ళతో మాట్లాడి ఫైనాన్స్ క్లియరెన్స్ కోసం దాదాపు పదహారు కోట్ల ఇరవై ఆరు లక్షల రూపాయలతో ఏర్పాటు చేసి అక్కడ నష్టపోయిన రైతులతో మాట్లాడి వారి పై పెట్టిన కేసులు ఎత్తివేసి విదంగా చేస్తానని రైతులను కూడా కన్విన్స్ చేసి నష్టపరిహారం,విద్యుత్ ఏర్పాటు చేసుకునేటట్టు చేసి దాదాపు జూన్ జూలై నాటికి ఐటిపాముల లిఫ్టును పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామమన్నారు బ్రాహ్మణవెళ్ళాంల ప్రాజెక్టు కు ముప్పై మూడు కోట్లఇరవై ఆరు లక్షల రూపాయలు విడుదల చేసేసి జీవో ఇచ్చేసి దీనికి సంబంధించినటువంటి పనులు వేగం చేయటానికి పూనుకున్నాం రైతుల రుణమాఫీకి సంబంధించిన మూడు వందల అరవై ఎనిమిది కోట్ల అరవై ఒక్క లక్షల రూపాయలు రైతులకు రుణమాఫీ అని గర్వంగా మేము చెప్పుకుంటాం దీంతో పాటుగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ కింద దాదాపు ఒక వెయ్యి తొంబై చెక్కులకు గాను పందొమ్మిది కోట్ల పన్నెండు లక్షల రూపాయలు మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మా ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా ఇచ్చినటువంటి చెక్కులు పద్నాలుగు వందల చెక్కులైతే నాలుగు కోట్లయాబై లక్షల రూపాయలు, దాదాపు నాలుగు కోట్ల ముప్పై ఐదు లక్షల రూపాయలు నకిరేకల్ మున్సిపాలిటీకి స్వచ్ఛభారత్ ద్వారా ఇరవై నాలుగు కోట్ల తొంబై లక్షల రూపాయలు అట్లాగే అమూర్త ద్వారా ఇరవై ఐదు కోట్ల రూపాయలు చిట్యాల మున్సిపాలిటీకి స్వచ్ఛభారత్ ద్వారా ఇరవై కోట్ల నలబై లక్షల రూపాయలు అమృత ద్వారా పన్నెండు కోట్ల యాబై లక్షలు రూపాయలు చేప పిల్లలకి సంబంధించి నబై నాలుగు కోట్ల యాబైరెండు వేల నాలబైనలుగు లక్షల యాబై రెండువేల రూపాయలు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ఆర్అండ్బి రోడ్ల కోసం నూటామూడు కోట్ల ఏడు లక్షల రూపాయలు మంజూరు చేసుకోవాలి దాంతో పాటు పంచాయతీరాజ్ కు సంబంధించి యాబై ఎనిమిది కోట్ల నలబైతొమ్మిది లక్షల రూపాయలు హెచ్డిఎఫ్ స్పెషల్ డెవలప్మెంట్ ద్వారా డ్రైవింగ్ సిసి రోడ్ల కోసం పది కోట్ల రూపాయలు తీసుకొచ్చి డిపార్ట్మెంట్కు ఇప్పటివరకు పదిహేను కోట్ల ముప్పై రెండు లక్షలు రైతులకు మిగతా అంశాల మీద మేము దాదాపు పన్నెండువేల ముప్పై ఎనిమిది కోట్ల ఐదువందల ఏడు లక్షల రూపాయలు ఈ నియోజకవర్గానికి ఈ సంవత్సర కాలంలోనే వివిధ పనుల కోసం మేము మంజూరు చేసుకోగలిగినం ఈ సందర్భంగా మండలాల వాటిగా ఐదువందల ఒక్క రైతులకు నలబై ఒక్కకోటి అరవైఒక్క లక్షలు కేతపల్లి మండలం నాలుగువందల ఇరవై తొమ్మిది మంది రైతులు ఇరవై తొమ్మిది కోట్ల అరవై నాలుగు లక్షలు కట్టంగూరు మండలం నాలుగు వందల తొంబైరెండు మంది రైతులు నలబై కోట్ల అరవై ఆరు లక్షలు నార్కట్పల్లి మండలం ఐదు వేల ఎనిమిది వందల ముప్పై ఐదు మంది రైతులు పదిహేనువందల రెండు కోట్ల ఎనబై ఏడు లక్షలు చిట్యాల మండలం ఆరువందల తొంబై ఏడు మంది రైతులు అరవై రెండు కోట్ల అరవై తొమ్మిది లక్షలు రామన్నపేట మండలం ఐదువేల ముప్పై ఏడు మంది రైతులు నలబై ఒక్క 41కోటి ఇరవై ఒక్క లక్షలు ఈ నియోజకవర్గంలో రుణమాఫీ పొందినటువంటి రైతుల సంఖ్య ముప్పై ఒక్క వేల ఏడు వందల ఎనబై ఒక్క మంది రైతులు మొత్తం డబ్బులు మూడు వందల అరవై ఎనిమిది కోట్ల అరవై లక్షలు రూపాయలు అలాగే కరెంట్ డిపార్ట్మెంట్ సంబంధించి రైతులకు ఇచ్చినటువంటి సర్వీసెస్ వివరాలు ఆ తర్వాతే ఊరికి సంబంధించినటువంటివి ఇప్పుడు ముఖ్యంగా ఇంటిగ్రేటెడ్ స్కూలుకు సంబంధించి మన నియోజకవర్గానికి ఒకటి శాంక్షన్ చేసారు దాదాపు రెండు వందల కోట్లు ఇది మన నియోజకవర్గంలో నిర్మించబోతున్న దీనికి సంబంధించిన లెక్కలు దాంట్లో చెప్పలేదు దానికి సంబంధించినటువంటి జీవో దీనికి ట్రెండరు అమౌంట్ మిగతా మొత్తం ప్రాసెస్ అయిన తర్వాత మరొక సందర్భంలో వివరాలు చెబుతానన్నారు దాంతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాలలకు ప్రొసీడింగ్ అనేక అంశాల్ని మీ ముందు ఈ సందర్భంగా రానున్న నూతన సంవత్సర సంబందించి మా పెరియార్టీసు ఇక్కడ పెండింగ్ లో ఉన్నటువంటి వంద పడకల హాస్పిటల్ ని పూర్తి చేసి ప్రజలకు అందించేటువంటి మా మొదటి పి ఆర్ టి గా మేము ఈ సందర్భంగా తెలియజేస్తూ దాంతోపాటు అసంపూర్ణంగా ఉన్నటువంటి నకరికల్ మెయిన్ రోడ్డు సంబంధించినటువంటి ఆధునీకరణ ఏదైతే ఉందో దానికి అదనంగా ఇంకొక పద్దెనిమిది నుంచి ఇరవై కోట్ల రూపాయల నిధులు అటు చివరి నుంచి ఇటు చివరి వరకు ప్రొఫైల్ సిస్టంతోని ఈ రోడ్డును పూర్తి చేయొచ్చాని అధికారులు ఇచ్చారు నకరేకల్లో మున్సిపాలిటీకి సరైనటువంటి ఆఫీసు లేదు ఎంపీడీవో ఆఫీసు లేదు ఎంఆర్ఓ ఆఫీస్ లేదు డిగ్రీ కాలేజీ లేదు పంచాయతీరాజ్ డిఈ ఆఫీస్ లేదు ఏఈ ఆఫీసు లేదు ఎలక్ట్రికల్ డి ఈ ఆఫీస్ లేదు వెటర్నరీ హాస్పిటల్ లేదన్నారు రానున్న 2025-26 సంవత్సరాలల్లో ఈ బిల్డింగులు అన్నీ కూడా పూర్తిచేసి ప్రజలకు అందిస్తామని చెప్పారు ఇప్పుడు జీవో వచ్చినటువంటి పిల్లయిపెల్లి,బ్రాహ్మణ వెళ్ళాముల ఐటి పాముల ప్రాజెక్టు లు కూడా 2025 సం. రియాల్టీ కిందనే అన్ని వేగంగా పూర్తి చేసి ఇస్తామని తెలిపారు ఈ సందర్భంగా మీ ద్వారా ప్రజలకు తెలియజేస్తాను దీంతోపాటుగా ఇంకా ఈ నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతంలో పంచాయతీరాజ్ రోడ్డు చాలా గుంతలు బడి అరస్బీ రోడ్డు పంచాయతీ రాజ్ రోడ్లు గుంటలు పడి డ్యామేజ్ అయినటువంటి రోడ్లను దాన్ని మళ్ళీ ఒక లేవలు చేసి దాని తిరిగి బాగుచేసేటువంటి ఒక ప్రయత్నాన్ని కూడా ఈ 2025 లో చేయడంతో పాటు అదనంగా కొత్త రోడ్లు కూడా మేము తీసుకొచ్చే ప్రయత్నంతోనే ముందుకు పోతున్నామని తెలియజేస్తున్నాను మిగతా వాటిని పునరుద్ధరిస్తూ అభివృద్ధిని వేగంగా ముందుకు తీసుకుపోయేటటువంటి ఒక లక్ష్యంతో మేము ముందుకు పోతాఉన్నాం దాంతోపాటు నకరేకల్ లో కాలం వారికుంటలో కొంత వరకు పనులు జరిగి ఆగిపోవటంతో ఈ ప్రాంత ప్రజలకి ఎంత మేరకు అవసరమో అంత మేరకు పూర్తిచేస్తామన్నారు 25 లక్షల రూపాయలు అప్పుడు నిధులు మంజూరు చేస్తే సాయంత్రం ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని వేగంగా కొబ్బరికాయ కొట్టి ఆ డబ్బులకు తోడుగా మునిసిపాలిటీ నుంచి నిధులకు సంబంధించినటువంటి స్మశానాల్లో శవాలను కాల్చిచేయటం వంటివి రెండు మూడు ఉండటం వల్ల దానితోనే ప్రజలకు ఇబ్బంది లేకుండా ఒక రెండు ఎకరాలు మూడు ఎకరాల ప్లేస్ వరకు దాని విస్తరించి ఎక్కువ ప్లేసెస్ అక్కడ బర్నింగ్ ప్లాట్ఫామ్స్ ఏర్పాటు చేసేసి ప్రజలకు అందుబాటులో ఉంచేటటువంటి ప్రయత్నం చేయాలని మా నకిరేకల్ సంబంధించినటువంటి నాయకత్వం మొత్తం కూడా కోరింది దాన్ని కూడా చేస్తా దీంతోపాటుగా పిల్లయిపెల్లి ధర్మారెడ్డి కాలువతో పాటుగా నార్కెట్పల్లి రామన్నపేట మండలాల్లో ఇస్కిల్లా,జనం పెల్లి ఉత్తటూరు,కక్కిరేణి, ఇటు వచ్చేస్తే నార్కెట్పల్లి మండలంలో కొన్ని రాచకాలవ, ఎర్రకాలువ అనేటువంటిది ఒకటి ఉన్నది దానికి 2014-18 మధ్యన సర్వే కూడా జపించడంలో ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి దాన్ని కూడా పూర్తి చేసి ఆయా గ్రామాలలో చెరువులకు నీళ్లు అందించేటటువంటి ఏర్పాటు చేస్తాం ఆధునికరించాలనేటువంటి విజ్ఞప్తి.కాలంలో ఏడున్నర లక్షల కోట్ల రూపాయలు అప్పుచేసి ఈ దేశాన్ని దివానా తీశారు.

# పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను ఘనంగా సత్కరించిన సిపి

**వరంగల్, అక్షిత బ్యూరో:**



వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించిన నేడు పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులు ఎస్.ఐలు ఉమాకాంత్, ఐలయ్య , ఏ.ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్,పద్మారావు కానిస్టేబుల్ లను పోలీస్ కమిషనర్ పూలమాలలతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తమ కుటుంబ క్షేమం కన్నా సమాజం క్షేమం కొసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనని, ప్రస్తుతం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి పదవీ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు రేపటి తరం పోలీసులకు స్పూర్తిదాయకంగా నిలుస్తారని. పదవీవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు రవి,సురేష్‌కుమార్, ఏసిపి అనంతయ్య ఆర్.ఐలు సతీష్, స్పర్జన్‌రాజ్, శ్రీనివాస్, శ్రీధర్ ఆర్. ఎస్. ఐ శ్రవణ్ తో పాటు పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు వారి బంధుమిత్రులు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

# అత్యున్నత స్థాయికి ఎదగాలంటే శ్రద్ధతో చదివి ఉత్తీర్ణత సాధించాలి.. ఎం.రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

పేదరికంలో ఉండి చదువుకోలేని వారికి చేయూతనిస్తూ మంచి మార్కులు సాధించడానికి మార్గదర్శంగా నిలుస్తున్న సందయ్య మెమోరియల్ ట్రస్టు సేవలు ప్రతి ఒక్క విద్యార్థి అందిపుచ్చుకోవాలని కోరిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ అన్నారు.బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ప్రతి మనిషికి కోరిక ఉంటుంది కానీ కొన్ని ఆ కారణాలవల్ల, పేదరికంలో ఉండి మధ్యంతరంగా ఎంతోమంది విద్యకు దూరమవుతున్నారని అలాంటి వారికి ప్రోత్సాహం అందించడానికి గత కొన్ని సంవత్సరాలుగా సందయ్య మెమోరియల్ ట్రస్ట్ చేస్తున్నటువంటి ప్రయత్నంలో భాగంగా ఈరోజు ఆల్విన్ కాలనీ డివిజన్ షంషీగూడ,ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాలలో సందయ్య మెమోరియల్ ట్రస్ట్ మరియు ఆర్.కే. వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో 350 పైగా పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు రేపు జరగబోయే పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థికి ప్రత్యక్షంగా,పరోక్షంగా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలను చేపడుతున్నామని పేద , మధ్య తరగతి విద్యార్థిని ,విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే మోడల్ పేపర్ తయారు చేయించి ఎవరైతే చదువులో వెనుకబడి ఉన్నారో వారికి ఈ స్టడీ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు, విద్యార్థులంతా ఈ మెటీరియల్ ను చక్కగా వినియోగించుకొని మంచి మార్కులు సాధించి మీ తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు, ట్రస్టు నిర్వాహకులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు, ఉన్నత విద్యను అభ్యసించి అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు, ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు, నర్సింగ్ యాదవ్,నరసింహ చారి,కుమార్ యాదవ్ వెంకటస్వామి రెడ్డి యాదవ రెడ్డి ,సత్యనారాయణ యాదవ్ ,స్రవంతి, డాక్టర్ వంశీ రాయల్,రమేష్,సందీప్ గౌడ్,విష్ణువర్ధన్ రెడ్డి,సురేష్ ఎస్ కే చాంద్,జ్యోతి ,అనూష ,రాజు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# శ్రీకొమురవెల్లిమల్లన్న స్వామి ఆలయాన్ని సందర్శించిన అర్చక రాష్ట్ర అధ్యక్షులు

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

సిద్దిపేట జిల్లా జనగామ నియోజిక వర్గంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయాన్ని తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గంగు ఉపేందర్ శర్మ,సందర్శించిన సందర్భంలో ఆలయ అర్చకులు స్వాగతం పలికి మల్లికార్జున స్వామి దర్శనం, పూజా కార్యక్రమాలు అనంతరం దేవాలయం ఆధ్వర్యంలో నిర్వర్తిస్తున్న వీర శైవ ఆగమ వేద పాఠశాల విద్యార్థులను పలకరించి వారి వేద అధ్యాయమును పరిశీలించిన అనంతరం వారు వేద విద్యార్థులు 100 మందితో ముచ్చటించడం జరిగినది. సక్రమంగా బోధన జరుగుతున్నదా సౌకర్యాలు సక్రమంగా ఉన్నాయ అని వారిని అడిగి తెలుసుకొని వారి కంఠస్థంతో వినిపించిన వేద గోష్టిని పరిశీలించడం జరిగినది. తదనంతరం ఆలయ కార్య నిర్వాహణ అధికారి బాలాజీ శర్మ, పదవి విరమణ అవుతున్న సందర్భంగా ఆలయ అర్చకులు దేవాలయ సిబ్బంది తో కలిసి వేద ఆశీర్వచనం నిర్వర్తించి వారిని శాలువాతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్ ఇతర అర్చకులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తదనంతరం దేవాలయ గెస్ట్ హౌస్ లో పాత్రికేయ సమావేశంలో సిద్దిపేట జిల్లా అర్చక సమాఖ్య అధ్యక్షులు కలకుంట్ల వెంకట నరసింహాచార్యులు,మతైక సంఘం అధ్యక్షులు కృష్ణమాచార్యులు, తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి, దేవాలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అర్చక సమాఖ్య వివిధ జిల్లాల నాయకులు పాల్గొని పాత్రికేయుల సమావేశం నిర్వర్తించడం జరిగినది.దేవాలయ అభివృద్ధికి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవ చూపడం పట్ల హర్షం ప్రకటిస్తూ సురేఖ ఇలవేల్పు దేవుడైన మల్లికార్జున స్వామి ఉత్సవాలకు సమీక్ష సమావేశం నిర్వర్తించడం. వలన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం. అభినందనీయమని గంగు ఉపేందర్ శర్మ పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రాంతంలోని 16 వేల దేవాలయాలఅర్చకుల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రస్థాయిలో అర్చక ఉద్యోగులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి అర్చక సాధక బాధాకాలను తెలుసుకోవాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నదని కారుణ్య నియామకాలు పూర్తిస్థాయిలో చేపట్టాలని గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న 6042 దేవాలయాల్లో పనిచేస్తున్న ధూప దీప నైవేద్య అర్చకులకు స్కీం అనే పదాన్ని తొలగించి పూర్తిస్థాయిలో దేవాదాయ ధర్మాదాయ శాఖ స్వాధీనం చేసుకొని క్యాడర్ స్ట్రెంత్ ఏర్పాటు చేసి ధూపదీప నైవేద్య అర్చకులకు పే స్కేల్స్ అమలు పరుస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అర్చక వెల్ఫేర్ లో ధూప దీప నైవేద్య అర్చకులకు అన్ని బెనిఫిట్స్ వచ్చే విధంగా అర్చక వెల్ఫేర్ బోర్డును తీర్మానం చేయాలని, ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.





## ఉపాధ్యాయలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు: ఇబ్రహీంపట్నం ఎంఈఓ హీర్యా నాయక్

ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి : ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మంగళవారం రోజు ఎంఈఓ హీర్యా నాయక్ చేతుల మీదుగా టీఎస్ యుటిఎఫ్ యొక్క 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ జిల్లా కన్వీనర్ కిషన్ చౌహన్,మండల అధ్యక్షులు కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి జహీర్ ఆజాద్, జిల్లా నాయకులు రవి, నరసింహ,మండల ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ తాహేర్, తదితరులు పాల్గొన్నారు.



# బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా హరిప్రసాద్ నియామకం.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా జీడిమడ్ల హరిప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెల్ల మహేందర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నట్లు హరిప్రసాద్ మంగళవారం వెల్లడించారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, జిల్లా నాయకులు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడితోపాటు తనకు మద్దతిస్తున్న పార్టీ పెద్దలు, సహకరిస్తున్న మిత్రులు సన్నిహితులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ సిద్ధాంతం పట్ల నిబద్ధతతో ఉంటానని, నీతి నిజాయితీగా వ్యవహరిస్తానని అన్నారు. సహచర కార్యకర్తలు, పార్టీ కమిటీల సభ్యులతో కలిసి అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటానని ప్రకటించారు. పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా అంకిత భావంతో పని చేస్తానని స్పష్టం చేశారు.

# ఘనంగా డొంకెన బాలరాజు గౌడ్ జన్మదిన వేడుకలు

**యాదగిరిగుట్ట, అక్షిత ప్రతినిధి :**

సాధువెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డొంకెన బాలరాజు గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పార్టీలకు అతీతంగా గ్రామంలోని నాయకులు, కార్యకర్తలు వేడుకలకు హాజరయ్యారు. బాలరాజు జన్మదిన సందర్భంగా ప్రత్యేకంగా తయారుచేసిన కేకును కట్ చేయించి ఆయనకు తినిపించారు. శాలువాలు కప్పి,బొకేలు, జ్ఞాపికలు అందజేసే జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు డొంకెన గణేష్ గౌడ్,జర్నలిస్టులు మీస వెంకటేశం, కొండం నాగరాజు, పద్మశాలి సంఘం అధ్యక్షుడు బేతి గోపాల్ నేత,బింగి గణేష్ నేత,ఈడేం రామకృష్ణ నేత,ఎమ్మార్పీఎస్ మండల నాయకులు దుబ్బాసి కుమారస్వామి, బింగి శివానంద్ నేత,గుజ్జుక శ్రీనివాస్,జక్కుల కుమార్,ప్రసాద్,గణేష్, కొంగరి నరహరి, హరీష్,వీరేష్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల సీనియర్ జర్నలిస్టు గౌరవ అధ్యక్షులు ఎటెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ మంగళవారం స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ మండలంలో ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తానని హామీనిచ్చారు. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుకుడాల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొండ మల్లేష్ గౌడ్, కోశాధికారి బత్తుల గణేష్ గౌడ్, ఉపాధ్యక్షులు ఎండీ గౌస్, అప్పం చెన్నకేశవ్,సహాయ కార్యదర్శులు మీర్జా హర్షద్ బెగ్, సంయుక్త కార్యదర్శి మద్దెగల్ల నర్సింహ, నడిగొటి నాగేష్, కార్యవర్గ సభ్యులు లవణం ఉపేందర్,నాగటి యాదయ్య, నడిగోటి కృష్ణ, మాంద్ర సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణపై ప్రభుత్వానికి సమగ్ర నివేదిక

## చైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**

షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణపై స్వీకరించిన దరఖాస్తులన్నింటిని క్రోడీకరించి దానిపై నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తామని రాష్ట్ర ఎస్ సి కులాల ఏకసభ్య విచారణ కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్ తెలిపారు. మంగళవారం మహబూబ్ నగర్ కు చేరుకున్న ఆయనకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ లు ఆర్బి అతిథి గృహం లో పుష్ప గుచ్ఛం అంద చేసి స్వాగతం పలికారు. అనంతరం షెడ్యూల్డ్ కులాల విచారణ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణపై అధ్యయనం నిమిత్తం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎస్ సి కులాలు, కుల సంఘాలు, వ్యక్తులతో బహిరంగ విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు షెడ్యూల్ కులాల సంఘాలు వ్యక్తులు షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై దరఖాస్తులను సమర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బహిరంగ విచారణలో స్వీకరించిన దరఖాస్తులు,



అభిప్రాయాలు, ఉద్యోగ ,విద్య,రాజకీయ, ఆర్థిక రంగంలో ఎస్.సి. కులాలు ఏ విధంగా లబ్ధి పొందుతున్న అంశాలు, స్థితిగతులపై క్షుణ్ణంగా పరిశీలన, అధ్యయనం చేసి నివేదిక రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. దరఖాస్తు సమర్పించే వారందరూ వ్యక్తిగతంగా గాని, సంఘాలు గాని ఎలాంటి ఆటంకం లేకుండా స్వేచ్ఛగా తమ వినతులు సమర్పించాలని కోరారు. కోర్టు జడ్జిమెంట్ పరిగణనలోకి తీసుకొని వీటన్నింటిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేస్తామని, అన్నారు. ఇదివరకు హైద్రాబాద్ రంగారెడ్డి, సంగా రెడ్డి, నల్గొండ, వరంగల్, కరీంనగర్ తదితర జిల్లాలలో బహిరంగ విచారణ నిర్వహించడం జరిగిందని, జిల్లాల సందర్శన సందర్భంగా దరఖాస్తు సమర్పించలే కపోయిన వారు హైదరాబాద్ లో నేరుగా కమిషన్ కు వారి అభిప్రాయాలను తెలియజేయవచ్చని అన్నారు. కాగా షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణపై నిర్వహించిన బహిరంగ విచారణలో 160 మంది వ్యక్తిగతంగా,కుల సంఘాల పరంగా దరఖాస్తులు సమర్పించారు. అనంతరం చైర్మన్ మహబూబ్ నగర్ పట్టణం లో 11 వ వార్డ్ పాత పాలమూరు ఎస్.సి.కాలనీ సందర్శించి అక్కడి వీధుల వెంట కాలినడక న పర్యటించి ఎస్.సి కాలనీ వాసుల తో మాట్లాడి వారి స్థితి గతులు, ఇతర విషయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.సి.కులాల సంఘాలు నుండి అందచేసిన వినతులు స్వీకరించారు కాగా ఎస్ సి వర్గీకరణ పై బహిరంగ విచారణ నిమిత్తం జిల్లాకు వచ్చిన ఎస్ సి ఏక సభ్య కమిషన్ చైర్మన్ కు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ డి.డి.సుదర్శన్ లు స్వాగతం పలికారు. వీరి వెంట రాష్ట్ర ఎస్ సి కార్పొరేషన్ అదనపు డైరెక్టర్ శ్రీధర్, రాష్ట్ర కార్యాలయం సుపరింటిండెంట్ సజ్జన్ కుమార్ తదితరులు ఉన్నారు.

# పదవతరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి.

## బాలెంల హై స్కూల్ ని సందర్శించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

## తెలంగాణ పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

**సూర్యాపేట రూరల్ అక్షిత న్యూస్**

సూర్యాపేట రూరల్ పరిధిలో గల బాలెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తెలంగాణ రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సిలబస్ నిర్దేశించిన సమయానికి పూర్తి చేసి పదవ తరగతి లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ ఏర్పాటు చేసుకోవలని సూచించారు. కంప్యూటర్ ల్యాబ్ లో ఉన్న 6 వ తరగతి విద్యార్థులని పలు ప్రశ్నలు అడగగా విద్యార్థులు చేప్పిన సమాధానాలకి జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. 9వ తరగతి విద్యార్థులకి ఫిజిక్స్ సబ్జెక్ట్ పై పలు ప్రాబ్లమ్స్ వేయగా అందరు ఆ ప్రాబ్లమ్స్ కి సరైన సమాధానం చెప్పగా కలెక్టర్ విద్యార్థులని మెచ్చుకున్నారు. 10 వ తరగతి విద్యార్థుల క్లాస్ నోట్స్ పరిశీలించగా రైటింగ్ బాగుందని అలాగే ఇంగ్లీష్ లో విద్యార్థులు చక్కగా మాట్లాడటంతో కలెక్టర్ మెచ్చుకున్నారు. విద్యార్థులకి నాణ్యమైన భోజనం అందించాలని, పాఠశాలలో శానిటేషన్ చేసి పరిశుభ్రంగా ఉంచాలని, పాఠశాల కి మరల వస్తా అని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకి పాఠశాల స్థాయి లోనే కంప్యూటర్ లో స్కిల్స్ నేర్చుకుంటే భవిష్యత్ లో ఉన్నత స్థానానికి ఎదగవచ్చు అన్ని పాఠశాలలో ఉన్న కంప్యూటర్ ల్యాబ్ బాగుందని అభినందించారు. ఈ కార్యక్రమం లో డి ఈ ఓ అశోక్, ఎం ఈ ఓ శ్రీనివాస్, ప్రధాన ఉపాధ్యాయులు ప్రసాద్, ఉపాధ్యాయులు సోమశేఖర్ సైదులు, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.